# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 202 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 30 - జూలై- 2025


## సీఎం రేవంత్‌కు సుప్రీంకోర్టులో ఊరట



## అలాంటి సమయంలో యుద్ధాన్ని ఎందుకు ఆపారు?:

లోక్‌సభలో ప్రశ్నించిన ప్రియాంక గాంధీ

నాయకత్వం అంటే క్రెడిట్ తీసుకోవడం కాదు..

బాధ్యత అన్న ప్రియాంక గాంధీ

కాల్పుల విరమణ ప్రకటన ట్రంప్ చేయడం ప్రధానమంత్రి

బాధ్యతారాహిత్యమన్న ఎంపీ

గతం గురించి మాట్లాడుతున్న వారు ప్రస్తుతం

జరుగుతున్న వాటికి సమాధానం చెప్పడంలేదని విమర్శ



ఢిల్లి : శత్రువులు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితుల్లో యుద్ధాన్ని ఎందుకు నిలిపివేశారో చెప్పాలని వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ మిగతా..2లో

## చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు

ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి

నిన్న తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం



అమరావతి :గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన మిగతా..2లో

## బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ..



- బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది.
- తెలంగాణ భవన్‌లో మంగళవారం బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది.
- కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది.

# మున్సిపల్ శాఖపై సీఎం సమీక్ష

- హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- పట్టణాభివృద్ధి శాఖపై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.
- "నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.




హైదరాబాద్: కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని చెప్పారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని అన్నారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై సమీక్షించారు.

### విద్యార్థులకు గుడ్ న్యూస్

## మంత్రి పొంగులేటిని కలిసిన రెవెన్యూ సంఘాల నేతలు..



- ప్రభుత్వ పరిపాలనలో కీలకమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
- ప్రభుత్వ పథకాల అమలులో అన్ని స్థాయిల్లోని రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.

హైదరాబాద్: రాష్ట్రంలో 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.

## సింగపూర్‌లో మంత్రి లోకేష్ బిజీ బిజీ..

## పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు

- ఏపీకి పెట్టుబడులపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు.
- వరుస భేటీలతో మంత్రి లోకేష్ మంగళవారం బిజీ బిజీగా ఉన్నారు.
- క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లోని షాంగ్రీలా హొటల్‌లో సమావేశం అయ్యారు.



అమరావతి: ఏపీకి పెట్టుబడులపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. వరుస భేటీలతో మంత్రి లోకేష్ ఇవాళ(మంగళవారం జులై 29) బిజీ బిజీగా ఉన్నారు. క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లోని షాంగ్రీలా హొటల్‌లో సమావేశం అయ్యారు. ఏపీలోని అమరావతి, విశాఖపట్నం వంటి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులల్లో క్యారియర్ (హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండీషనింగ్) వ్యవస్థలను అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీలోని టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, ఆహార నిల్వలకోసం స్థిరమైన కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆకాక్షించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని అరుణ్ భాటియా పేర్కొన్నారు.

### ఏపీలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలి: మంత్రి నారా లోకేష్

సింగపూర్‌లో ఎస్టీ టెలీమీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లోవత్‌తో మిగతా..2లో

# అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

## సింగపూర్ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు పిలుపు

- సింగపూర్ లో చంద్రబాబు బృందం మూడో రోజు పర్యటన
- సింగపూర్ పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- ఏపీలో అనుకూల పరిస్థితులపై వివరణ




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని... 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ మిగతా..2లో

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్న రక్షణ మంత్రి!

- పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులు హతం
- రాజ్యసభలో తెలిపిన రాజ్?నాథ్? సింగ్?



ఢిల్లి : ఆపరేషన్ సిందూర్‌ను తాత్కాలికంగా నిలిపివేశామని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. దాయాది దేశం మళ్లీ దుస్సాహసానికి ఒడిగడితే ఆపరేషన్ సిందూర్‌ను మళ్లీ ప్రారంభించేందుకు వెనుకాడమని తేల్చిచెప్పారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని చెప్పారు. రాజ్యసభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చను ప్రారంభించిన రక్షణమంత్రి దేశ భద్రత విషయంలో విపక్షాలు కూడా బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. దేశ భద్రత విషయంలో మన వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని విపక్షాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. 1962, 71 యుద్ధాల్లో విపక్షంలో ఉన్నప్పుడు తాము నిర్మాణాత్మక పాత్ర పోషించామని చెప్పారు. సైన్యానికి జరిగిన ఆస్తినష్టంపై తాము ఆనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదని గుర్తుచేశారు. తమది కూడా భారత్ అని పీవోకేలోని ప్రజలు పలికే రోజు తప్పక వస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఐఎన్ఎఫ్ విక్రాంత్ వంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లున్నాయి. భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 2014 కంటే 35 రెట్లు పెరిగాయి. 2014లో రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు మిగతా..2లో

## మోదీకి దమ్మంటే ట్రంప్ ఓ అబద్ధాల కోరు అని పిలవాలి




- పార్లమెంటులో ఆపరేషన్ సిందూర్ పై చర్చ
- మోదీ ఇమేజ్ కాపాడుకోవడానికే ఈ ఆపరనేషన్ అని రాహుల్ విమర్శలు
- ట్రంప్ వ్యాఖ్యలను ఎందుకు ఖండించడంలేదని నిలదీత

ఢిల్లి : పార్లమెంటు సమావేశాల్లో 'ఆపరేషన్ సిందూర్'పై జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## ఆపరేషన్ సిందూర్‌పై అమిత్ షా ప్రసంగం..

# స్పందించిన నరేంద్ర మోదీ

- ఎక్స్' వేదికగా స్పందించిన ప్రధానమంత్రి
- ఉగ్రవాదుల ఏరివేతలో ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ కీలక పాత్ర పోషించాయని వెల్లడి
- హోంమంత్రి అమిత్ షా వీటి గురించి పూర్తి వివరణ ఇచ్చారన్న మోదీ




ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో చేసిన ప్రసంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ సిందూర్, ఇటీవల ఆపరేషన్ మహదేవ్ కీలక పాత్ర పోషించాయని ప్రధానమంత్రి అన్నారు. వీటి గురించి హోంమంత్రి అమిత్ షా పూర్తి వివరణ ఇచ్చారని పేర్కొన్నారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలను ఆయన మిగతా..2లో

# సంపాదకీయం

## శోకధ్రువ ప్రపంచంలో గాజాకాష్ఠం

గాజాను తలచుకుంటే తల తిరిగి పడిపోతామేమో, గుండె పగిలి చస్తామేమో నన్న భయంతో ప్రపంచం అటువైపు కన్నెత్తి చూడడం లేదనిపిస్తోంది. ఇరవై మాసాల కాలంలో 70,000 మందిని, అత్యధికంగా పిల్లలను, మహిళలను బలి తీసుకున్న ఇజ్రాయెల్, దాని వెన్ను దన్ను అమెరికా అచ్చోసిన ఆంబోతుల్లా విశ్వం నడివీధుల్లో బోర విరుచుకు తిరుగుతున్నాయి. ఈ ఘన కార్యానికి గాను ట్రంప్‌కి ఈ ఏడాది నోబెల్ బహుమతి ఇవ్వాలని నరహంతకుల్లో నంబర్ వన్ జాబితాలో చేరిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సిఫారసు చేశాడు, పులికి తోడేలు వంత పాడినట్టు! గాజా నేడొక నరరక్త జీవనది. ఈ రోజుటి లెక్క రేపటికి మాయమై మృతుల కొత్త సంఖ్య తెర మీదికి వస్తున్నది. చైనా, రష్యా సహా ఎవరూ దీనికి అడ్డుకట్ట వేయలేకపోవడం కంటే దయనీయస్థితి ఉండదు. అందుకే గాజాలో ఈ నిరంతర అగ్నివర్షం ఒక కలలా అనిపిస్తున్నది, మనం మానవేతర అమానుష సమాజంలో బతుకుతున్నామనే నమ్మలేని నిజం కళ్లకు కడుతున్నది. ఇజ్రాయెల్ వ్యతిరేక ప్రదర్శనలతో అమెరికా విశ్వవిద్యాలయాలు అట్టుడికిపోతే ట్రంప్ ప్రభుత్వం ఆ ప్రదర్శనలలో పాల్గొన్న విదేశీ విద్యార్థులను బంధించి స్వదేశాలకు పంపించివేయటమే గాక, హార్వర్డ్ వర్సిటీకి నిధులను నిలిపివేసింది. కొలంబియా, కార్నల్, నార్త్ వెస్టన్ వంటి ప్రముఖ కళాశాలలపై కక్షతో వ్యవహరించింది. గాజన్ల రక్తంలో ట్రంప్ తనివితీరా స్నానం చేయడం ఎంతవరకు వెళ్లిందంటే వేలాదిమంది పాలస్తీనియన్లను బలి తీసుకోవడాన్ని ఖండించిన ఐక్యరాజ్యసమితి నియమిత హక్కుల స్వతంత్ర ఉద్యమకారిణి ఫ్రాన్సెస్కా ఆల్బనీస్‌పై అగ్రరాజ్యం ఆంక్షలు విధించింది. ట్రంప్ రెండోసారి సారథ్యంలో అమెరికా తన పునాది ఆదర్శాలైన స్వేచ్ఛ, అవకాశాలు, ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, సమానత్వం అనే మహత్తర అంశాలకు స్వస్తి చెబుతున్నది. ఒకప్పుడు అలీనోద్యమాన్ని నిర్మించిన ఇండియా ఇప్పుడు ట్రంప్‌కి ఇజ్రాయెల్‌కి దాసోహమంటున్నది. అమానుషాలను ప్రతిఘటించడంలో ప్రపంచం రోజురోజుకీ బలహీనమైపోతున్నది. దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సంఘటితం కాలేకపోతున్న అశక్తత నలువైపులా తాండవిస్తున్నది. దీనికి కారణాలను వెతికి అరికట్టకపోతే పాత రాచరికాలు ఆధునిక రూపంలో తిరిగి పుంజుకునే ప్రమాదం కనిపిస్తున్నది. అప్పుడు నియమబద్ధ అంతర్జాతీయ వ్యవస్థకు అంతిమ దినాలు దాపురిస్తాయి. ట్రంప్ ఆగ్రహ అనుగ్రహాలను బట్టి ప్రతి ఒక్కరూ బతకవలసి వస్తుంది. ట్రిగ్గర్ మీద వేలుపెట్టి దేశదేశాలను భయపెడుతున్న ట్రంప్ విధానాలను అదుపులో ఉంచే దిశగా మానవాళి లోతుగా ఆలోచించాలి. జనరల్ అసెంబ్లీ అభీష్టాన్ని కాలరాసే భద్రతామండలికి శాశ్వతంగా తెరపడాలి. బలవంతులు యూదు మత విశ్వాసాల ఆధారంగా ఇజ్రాయెల్ దేశానికి పాలస్తీనాలో ఉనికి కల్పించినప్పుడు అరబ్ దేశాలు సంఘటితంగా ప్రతిఘటించాయి. ఈజిప్ట్, సిరియా, లెబనాన్, ఇరాక్‌లు అరబ్ లీగ్ పతాకం కింద పోరాడాయి. అటువంటి అరబ్ ఐక్యత ఇప్పుడు గాలికి పేలపిండి అయిపోయింది. వాస్తవానికి యూదులకు అవసరమైన దానికంటే ఎక్కువ పాలస్తీనా భూభాగాన్ని మొదట్లోనే వారికి కట్టబెట్టారు. అప్పట్లో పాలస్తీనా జనాభాలో సగం మంది కంటే తక్కువమందిగా ఉన్న యూదులకు సగం పాలస్తీనా కంటే ఎక్కువ భూభాగం లభించింది. 1967లో ఆరు రోజుల యుద్ధంలో ఇజ్రాయెల్ తన భూభాగాన్ని విశేషంగా విస్తరించుకున్నది. జోర్డాన్, ఈజిప్ట్, సిరియాలలో భాగాలను, జెరూసలేం పాత నగరాన్ని, సినాయి ద్వీపకల్పాన్ని, గాజాను, జోర్డాన్ నది పశ్చిమ తీరాన్ని, గోలాన్ హెయిట్స్‌ను దురాక్రమించుకున్నది. అగ్గికి ఆజ్యంలా టెల్ అవివ్‌కి బదులు జెరూసలేంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించి అమెరికా తన రాయబార కార్యాలయాన్ని అక్కడికి తరలించింది. ఇజ్రాయెల్ పుట్టినప్పటి నుంచి ఇంతవరకు అమెరికా దానికి చేసిన సాయం 300 బిలియన్ డాలర్ల దాకా ఉంటుంది. ఇందులో ఎక్కువ భాగం సైనిక సాయమే. 2023 అక్టోబర్ 7న హమాస్ మెరుపు దాడి చేసిన తర్వాత ఇజ్రాయెల్‌కు అమెరికా చేసిన అదనపు సైనిక సాయం విలువ 4.86 బిలియన్ డాలర్లు. మరొక సమాచారం ప్రకారం 2023 అక్టోబర్ 7 అనంతరం ఇజ్రాయెల్‌కు అమెరికా 17.19 బిలియన్ డాలర్ల సైనిక సాయం అందించడానికి నిర్ణయించింది. ఈ పొగరుతో ఇజ్రాయెల్ ఒక్క పాలస్తీనియన్ల పైనే కాదు ఇతర అరబ్ దేశాలపైనా దాడులకు దిగుతోంది. తాజాగా, సిరియాలోని డ్రూజ్ అనే మైనారిటీ వర్గంతో శాంతి చర్చలు విఫలం కావడంతో ఆ వర్గానికి దన్నుగా, సిరియా రాజధాని డమాస్కస్ పైనే ఇజ్రాయెల్ దాడులు చేపట్టింది. ఇటీవలనే ఇరాన్ నాయకులను కొందరిని హతమార్చిన అమెరికా ఇంతకుముందు 2020 జనవరిలో ట్రంప్ మొదటి విడత పరిపాలనా కాలంలో ఇరాన్ ముఖ్య సైనికాధికారి సోలేమానిని డ్రోన్ దాడి ద్వారా హతమార్చింది. మొన్న మొన్న మరికొందరు కీలక ఇరాన్ అధికారులను పొట్టనపెట్టుకున్నది. దేశాధినేత అలీ ఖమేనీనే హతమార్చాలని చూసింది. ఆయన కొన్ని రోజులు బంకర్‌లో తల దాచుకున్నారు. ఏ దేశ సార్వభౌమాధికార పరిధులనూ గౌరవించే సంస్కారం, మర్యాద అమెరికాకు లేవు. దానిని, దాని విష పుత్రిక ఇజ్రాయెల్‌నూ ఎదుర్కోడం దక్షిణాసియా దేశాలకు సాధ్యం కాదు. అక్కడి పాలకులు తమ ప్రజల్లోని పోరాట శక్తిని తామే చంపివేస్తున్నారు. దీనికి తోడు అంతటా ఆవహించిన పెట్టుబడిదారీ మారణాస్త్రమైన వినియోగ సంస్కృతి అక్కడా వేళ్లూనుకున్నది.

# కార్పొరేట్ విద్యపై కొరడా!



ప్రచండమైన పోటీ, పరిమిత అవకాశాలూ అందరినీ భయపెడుతున్నాయి. ముఖ్యంగా తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనన్న బెంగతో ఏం చేస్తున్నామో, ఎటు పోతున్నామో... చివరికది ఎటు దారితీస్తుందో తెలియనంతగా తల్లిదండ్రులు భయాందోళనల్లో మునిగిపోతున్నారు. వాటిని పిల్లలకూ అంటిస్తున్నారు. విద్యావ్యాపారంలో తలమునకలైన సంస్థలు దీన్ని ఎంచక్కా ఉపయోగించుకుంటున్నాయి. పర్యవసానంగా పిల్లలపై ఒత్తిళ్లు పెరిగి, బెంగ ఎక్కువై ఆత్మహత్యే శరణ్యమనుకుంటున్నారు. తరాలు మారుతున్నా వదలని ఈ జాడ్యంపై ప్రభుత్వాలు దృష్టిపెట్టని నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ఎన్నదగిన నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్ని పీకల దాకా పోటీలో ముంచి, వారిపై మానసిక ఒత్తిళ్లను పెంచి విద్యలోని ప్రాణధాతువునే వికృతీకరిస్తున్న తీరు ఇకపై కొనసాగనీయరాదంటూ శుక్రవారం కోచింగ్ కేంద్రాలతోసహా అన్ని విద్యాసంస్థలనూ హెచ్చరించింది. అవాంఛనీయమైన ఈ ధోరణిని అడ్డుకోవటానికి ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా పాటించాల్సిన 15 అంశాలతో కూడిన మార్గదర్శకాలను జారీచేసింది. పిల్లల మార్కుల ఆధారంగా వర్గీక రించి బోధించే విధానాన్ని నిలిపివేయాలనటం మొదలుకొని కౌన్సెలర్లు, సైకాలజిస్టుల నియా మకం వరకూ అందులో విలువైనవెన్నో వున్నాయి. ఆత్మహత్యలనేవి అన్నివేళలా వ్యక్తుల నిర్ణయమే కావొచ్చు... కానీ వాటిని ప్రేరేపిస్తున్న వ్యవస్థ మాటేమిటని ప్రశ్నించాడు ఫ్రెంచ్ తత్వవేత్త, రచయిత ఆల్బర్ట్ కామూ. మూలాన్ని గుర్తించకుండా, దాన్ని దుంపనాశనం చేయకుండా ఏ సమస్యా దానంతటదే మాయం కాదు. కేంద్రంలో రాజీవ్ గాంధీ హయాంలో విడుదలైన నూతన జాతీయ విద్యావిధానం విద్య ప్రైవేటీకరణకు బీజం వేసింది మొదలు మన విద్యావ్యవస్థ వెర్రితలలు వేస్తోంది. చదువులో వెనకబడివున్నామనే ఆత్మ న్యూనతతో కొందరూ, తమకొచ్చిన మార్కుల్నీ/ర్యాంకునూ చూపించి తరగతి గదిలో టీచర్ ఎగతాళి చేశారనీ, దండించారనీ మరికొందరూ...పరీక్షలో ఉత్తీర్ణత సాధించగలమో లేదో అనే ఆందోళనతో ఇంకొందరూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాలు కేసులు పెడతాయి. మళ్లీ మరొకటి జరగనంతవరకూ అంతా సవ్యంగా వున్నట్టే కనబడుతుంది. ఇది చర్విత చరణంగా కొనసాగుతూనేవుంది. యాదృచ్ఛికమే కావొచ్చుగానీ... సుప్రీంకోర్టు తాజా మార్గదర్శకాలకు దారి తీసిన ఉదంతం విశాఖలోనే జరిగింది. జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) కోసం విశాఖ విద్యా సంస్థలో చేరిన బెంగాల్ బాలిక భవనంపై నుంచి పడి మరణించిన ఉదంతంపై సీబీఐ విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్‌లో ధర్మాసనం ఈ ఆదేశాలిచ్చింది. ఆమె ప్రమాదవశాత్తూ మరణించిందని ఒకసారి, గుండెపోటుతో మరణించిందని మరోసారి, ఆత్మహత్య చేసుకుందని ఇంకోసారి ఆ విద్యాసంస్థ బుకాయించింది. ఈ రోగం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచీ ప్రతి కార్పొరేట్ విద్యా సంస్థకూ వుంది. కన్నవాళ్లకు కనీసం పిల్లల మరణకారణాన్ని నిజాయతీగా చెప్పాలని కూడా ఆ సంస్థలు అనుకోవు. ధర్మాసనం వెల్లడించిన గణాంకాలు విస్తుగొలుపుతాయి. 2022లో మన దేశంలో 1.7 లక్షలకుపైగా ఆత్మహత్యలు నమోదైతే అందులో ఏడు శాతంపైగా %-% అంటే 13,404 మరణాలు విద్యార్థులకు సంబంధించినవి. జీవితం రంగులమయ ప్రపంచంగా దర్శనమిచ్చి, ఆకాశమే హద్దుగా భావించి దూసుకుపోవాల్సిన వయసులో పిల్లలు ఇంత బేలగా, ఆత్మవిశ్వాసం పూర్తిగా కోల్పోయి తనువు చాలిస్తున్న వైనం సమాజానికంతకూ సవాల్. చదువంటే తెలియనిది తెలుసుకోవటం, అవసరమైనప్పుడల్లా ప్రశ్నించి సందేహనివృత్తి చేసు కోవటం. సృజనాత్మకంగా ఆలోచించటం. నేటి విద్యావ్యవస్థ వాటన్నిటినీ చంపేసింది. పోటీ తత్వాన్ని ప్రతిష్ఠించింది. బట్టీపట్టడం మినహా మరేమీ లేకుండా చేసింది. పర్యవసానంగా ఎంతో ఇష్టంతో చదవాల్సిన విద్య కాస్తా పెను భారంగా, ఎంతకూ అర్థంకాని ప్రణాళికగా అఘోరిస్తోంది. తమను అన్నివిధాలా రుద్దుతూ, పరుగులు పెట్టిస్తూ బలవంతంగా మెదళ్లలోకి ఎక్కించి 'మంచి ఫలితాలు' రాబట్టి మున్ముందు మరింత వ్యాపారం చేసుకోవాలని తాపత్రయపడే విద్యాసంస్థలొక వైపూ... తమ ఎదుగుదలపై కోటి ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులొక వైపూ విద్యార్థులకు ఊపిరి సలపనివ్వట్లేదు. ఆ ప్రస్థానంలో ఓటమి ఎదురయ్యేసరికి ఆ లేత హృదయాలు తట్టుకోలేకపోతు న్నాయి. అర్ధంతరంగా తనువు చాలించటం మినహా మరే మార్గమూ లేదని నిర్ణయానికొస్తున్నాయి. అంతక్రితం వరకూ ఇంటర్ స్థాయి నుంచి మొదలయ్యే పోటీతత్వం కార్పొరేట్ సంస్థల పుణ్యమా అని ప్రాథమిక విద్యకు కూడా పాకింది. ఈ దుఃస్థితి మారాలన్నదే సుప్రీంకోర్టు సంకల్పం. అయితే కనీసం స్వేచ్ఛగా కదలటానికైనా సావకాశంలేనంతగా ఇరుకైన స్థలాల్లో కార్పొరేట్ విద్యా సంస్థలు నడవటానికి ఎడాపెడా అనుమతులిచ్చే చోట పిల్లలకు క్రీడల్లో, జీవన నైపుణ్యాల్లో, వ్యక్తిత్వవికసనంలో శిక్షణనివ్వాలన్న ధర్మాసనం మార్గదర్శకాలు సక్రమంగా అమలవుతాయా? లాభాపేక్షే ధ్యేయంగావున్నచోట అదనంగా కౌన్సెలర్లకూ, సైకాలజిస్టులకూ చోటిస్తారా? టీచర్లపై ఊపిరాడనీయనంత భారంవేస్తున్న సంస్థలు పిల్లలతో ఎలా మెలగాలో వారికి శిక్షణనిప్పిస్తాయా? పిల్లలు తమ బాధల్ని చెప్పుకోవటానికి అవసరమైన వ్యవస్థల్ని అందుబాటులోకి తెస్తాయా? డబ్బు ఎరవేసి ఎంతటి మహోన్నత ఆశయాలనైనా చాపచుట్టేయగలిగే కార్పొరేట్ సంస్థలు ఈ మార్గ దర్శకాలను ఉల్లంఘించిన పక్షంలో ఎలాంటి చర్యలుంటాయో చెబితే తప్ప ఇదంతా చక్కబడదు. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకునేలా సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలివ్వాలి.

# ప్రజా సంక్షేమం పెట్టుబడిదారులతోనా?



ఈ శతాబ్దంలో మనం చూస్తున్న అతి పెద్ద గుణా త్మకమైన మార్పు సంపద కేంద్రీకరణ. అయితే ఇది కూడా కొన్ని దేశాలకు మాత్రమే పరిమితం కావడం విచారకరం. ప్రపంచ జీడీపీలో అమెరికా వాటా 25%, చైనా వాటా 20 శాతం. ఎక్కువ బిలియనీర్లు ఉన్న దేశాలు ఈ రెండే. ప్రపంచ జీడీపీలో బిలియనీర్ల సంపద వాటా 14.17 శాతంగా ఉంది. బిలియనీర్ల సంఖ్య ప్రపంచంలో 3028, అమెరికాలో 902 మంది బిలియనీర్లు ఉండగా చైనాలో 516 భారత్‌లో 205 మంది. మన దేశంలో ఈ బిలియనీర్ల సంపద విలువ 941 బిలియన్ డాలర్లు.

### అక్షరమా.. సేద్యమా?

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సంపద కొద్దిమంది చేతుల్లోకి పోయింది. రాజకీయాల్లో వీరే, ఉత్పత్తి కార్యక్రమాల్లో వీరే, ప్రపంచ ఆర్థిక శక్తులుగా వీరే.. వీళ్లను ఎలా పెంచాలి? ఎలా ఉపయోగించుకోవాలి? అనేది ప్రపంచ నాయకుల ఆరాటం.

### యుద్ధ గతిని మార్చేసిన కృత్రిమ మేధాస్త్రం

### డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారి..

ప్రపంచంలో కొద్ది మంది చేతుల్లోకి సంపద పోతున్న స్థితిని కల్పించింది పాలకుల ఆర్థిక విధానాలే. పెట్టుబడి దారులపై ఆధారపడి పాలన చేస్తున్నది ప్రజా నాయకులు. ప్రస్తుతం డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారింది. ప్రజలకు ఆదాయాలు లేక ఉపాధి అవకాశాలు లేక ఆర్థిక మాంద్యం ముంచుకొస్తున్న పరిస్థితి. ద్రవ్య పెట్టుబడులతో పెట్టుబడి దారులు ప్రభుత్వాలను ఆర్థిక వనరులను తమ గుప్పిట్లో పెట్టుకొని ఉత్పత్తిని, ఉద్యోగితను ఆయా దేశాలలో కొనసాగిస్తున్నారని భావించడం జరిగింది. అయితే వారు శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతుల ద్వారా వస్తూత్పత్తి చేయడం లేదు.

### స్థానిక ఎన్నికల్లో యువత ఎక్కువగా పోటీ చేయాలి!

### ఉత్పత్తుల ద్వారా సంపద రాకపోతే..!

సాంకేతిక పరిజ్ఞానంతో కార్మికుల ఉపాధి తగ్గిపోతున్నదా? ద్రవ్య పెట్టుబడి ద్వారా కార్మిక శక్తిని అతలాకుతలం చేస్తున్నది ఎవరు? ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను నియంత్రించి ఉత్పత్తులను పెంచుకుంటూ ఉద్యోగ కల్పన లేకుండా నిరు ద్యోగం పెరుగుతున్నందుకు కారకులెవరు? ద్రవ్య పెట్టుబడిని అందిస్తున్నది ఎవరు? ఇది ఎలా వస్తున్నది అంటే ఉత్పత్తుల ద్వారా మాత్రం కాదు. అప్పుల ద్వారా కావచ్చు. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీల ద్వారా కావచ్చు. మరి ప్రభుత్వాల సఖ్యతతో పెట్టుబడిదారులు యథేచ్ఛగా చేస్తున్న ఆర్థిక పీడనల వలన దేశాల మధ్యనే చిచ్చు పెడుతున్నది ఎవరు? ఈ దేశం ఆ దేశం అని కాదు.. అగ్రరాజ్యమైన అమెరికాకే పెట్టుబడిదారీ విధానం వలన, ద్రవ్య పెట్టుబడి వలన, ప్రపంచీకరణ వలన ఉద్యోగ ఉత్పత్తుల సమస్యలు తప్పడం లేదు.

### వెలుతురు పంచిన మిణుగురు 'మిడ్కో'

### ద్రవ్య పెట్టుబడి సమీకరణ..

పెట్టుబడిదారులు ఆయా దేశాల్లో ఉండే బ్యాంకుల ద్వారా, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలైన ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ మొదలైన వాటిని కూడా తమ గుప్పెట్లో పెట్టుకుని అనేక దేశాలలో పెట్టుబడులను విదేశీ వాణిజ్యాన్ని ఆయుధంగా వాడుకుంటున్నారు. ద్రవ్య పెట్టుబడి ప్రధాన శక్తి అయింది. దాని ఫలితంగా ద్రవ్య పెట్టుబడి ప్రపంచవ్యాప్త సంచారంగా మొదలైంది. అనేక దేశాల స్వయం నిర్ణయాధికారం కుదించుకుపోయింది. అన్నిచోట్ల నయా ఉదారవాద విధానాల అమలు మొద లయ్యాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ అంతర్జాతీయంగా ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడానికి కీన్షియన్ డిమాండ్ మేనేజ్మెంట్ వ్యూహం అమలు చేయగల పద్ధతి నేడు లేదు. 1930లలో ఆర్థిక మాంద్యం ఏర్పడినప్పుడు ఉద్యోగిత, ఉత్పత్తి గణనీయంగా పడిపోయినప్పుడు ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని ఆనాడు కీన్స్ మహా శయుడు ప్రభుత్వాలు ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, పెట్టుబడులు భారీగా పెంచాలని, ఉద్యోగిత కల్పించాలని 'జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఇంట్రెస్ట్ అండ్ మనీ' అనే గ్రంథంలో తెలిపారు.

### అప్పులు అంటే సంక్షేమంపై కోతలే..

కానీ నేడు ఆ పరిస్థితి లేదు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యమే దీనికి కారణం. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పనిగట్టుకుని ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని గాని వారి ఉద్యోగితన ఆదాయాలను పెంచే విధంగా గానీ లేవు. మిగిలే ఆర్థిక వనరులను నేరుగా పెట్టుబడిదారులకు బదలాయిస్తున్నారు. ఉదాహరణకు ట్రంప్ తెచ్చిన పెద్ద అందమైన బిల్లు పేదల నుండి అత్యంత సంపన్నులకు సంపాదనను బదలాయించడం కోసమే వచ్చింది. దీని వలన అమెరికా బడ్జెట్ ద్రవ్యలోటు రానున్న పదేళ్లలో 3.4 లక్షల కోట్ల డాలర్ల మేరకు అదనంగా పెరుగుతుంది. ఈ లోటును పూడ్చడం కోసం ప్రభుత్వం అప్పులు చేయాలి. వాటిని తీర్చడం పేరుతో పేదల సంక్షేమానికి మరిన్ని కోతలు పెడతారు.

### తెచ్చిన అప్పులు ఎవరి బొక్కసంలోకి..

మన దేశంలో పలు రాష్ట్రాల్లో జరుగుతున్నది ఇదే. ఇదంతా ఆర్థిక వ్యవస్థ పునర్జీవం కోసమే అంటూ సమర్థించుకుంటున్నారు. నిజంగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం కోసమే అయితే ప్రభుత్వం అప్పు చేసి తెచ్చి ప్రభుత్వమే ఖర్చు చేయాలి కానీ ఆ సంపదను ప్రభుత్వమే పెట్టుబడిదారుల చేతుల్లోకి పెడుతోంది. అంటే కొనుగోలు శక్తిని ధనవంతులకు పంచుతోంది. దాని ప్రభావంతో ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం అనేది జరగదు. ఎందుకంటే ఆ ఆదాయాలతో ధనవంతులు అదనంగా కొనుగోలు చేసేది ఏమీ ఉండదు. ఆనాడు ఆర్థిక శాస్త్రవేత్త అయిన కీన్స్ చెప్పినట్లుగా సార్థక డిమాండ్ ఏర్పడదు. సార్థక డిమాండ్ ఏర్పడాలంటే ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలి. వారి ఉద్యోగితను, ఉత్పత్తులను పెంచాలి లేకుంటే ఆర్థిక మాంద్యం తప్పదు. అయితే నేటి ప్రభుత్వాలు సంపన్నులకు ఉపయోగపడే విధంగా అప్పులు తెస్తున్నాయి. ఇదంతా ఆ సంపన్నులను మరింత సంతృప్తి పరచడం కోసమే జరుగుతుంది. ఉద్యోగిత గానీ ఉత్పత్తులు గానీ పెరగవు. ఫలితం.. మళ్లీ ఆర్థిక మాంద్యమే.

# యుద్ధ గతిని మార్చేసిన కృత్రిమ మేధాస్త్రం




సాంకేతిక పరిజ్ఞానం అన్ని రంగాల్లో వేగంగా విస్తరిస్తోంది. అందులో సైనిక వైమానిక నౌకలు, ఆయుధ స్థావరాలకు కూడా మినహాయింపు కాదు. శత్రువులపై విజయం సాధించేందుకు, ఖచ్చితమైన ఫలితాల కోసం దేశాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తున్నాయి. ఇందులో మానవ రహిత ఆయుధాలు, డ్రోన్లు, రోబోటిక్స్, ఆధునిక ఆయుధాలు వంటి పరికరాలు ప్రాధాన్యం పొందాయి. కృత్రిమ మేధ వాడకం పెరుగుతున్న ఈ కాలంలో రణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతిక సాధనాల వినియోగం విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయి. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధ పరిణామాలు కూడా ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను స్పష్టంగా సూచిస్తున్నాయి. ఈ యుద్ధాలలో డ్రోన్లు, ఉపగ్రహ నెట్‌వర్కులు, లేజర్ గైడెడ్ క్షిపణులు ప్రధానంగా ఉపయోగించబడు తున్నాయి. ఖచ్చితంగా లక్ష్యాలను ఎంచుకుని దాడులు చేయడం, శత్రు ఆధారాలను రహస్యంగా గుర్తించి పేల్చడం వంటి అంశాలు ఆధునిక సాంకేతికతతో సాధ్యమవుతున్నాయి. యుద్ధంలో విజయం కేవలం శక్తితో కాకుండా జ్ఞానం, ధైర్యం, ఆయుధ సామర్థ్యం, ఆర్థిక శక్తి వంటి నాలుగు అంశాల సమన్వయంతో సాధించవచ్చు. సరైన సాధన, శ్రమ, ఆయుధ శాస్త్రం విజయంలో కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే యుద్ధంలో విజయం కోసం సమగ్ర సన్నద్ధత అవసరం.

### ప్రజా సంక్షేమం పెట్టుబడిదారులతోనా?

### కృత్రిమ మేధ.. అత్యాధునిక వ్యవస్థలు

యుద్ధ సమయంలో వేగంగా నిర్ణయాలు తీసుకో వడంలో, ప్రక్రియలను వేగవంతం చేయడంలో, సమాచార విశ్లేషణను మెరుగుపరచడంలో కృతిమ మేధ కీలక పాత్ర పోషిస్తుంది. డ్రోన్లు, మానవ రహిత యంత్రాలు యుద్ధాన్ని సులభతరం చేస్తున్నాయి. ఇవి సైనికుల ప్రాణాలకు ముప్పును తగ్గించడమే కాక, ఖచ్చితంగా లక్ష్యాలను ఛేధించడంలో కీలకంగా మారాయి. డ్రోన్లు మాత్రమే కాక, జలాంతర్గాముల కోసం రూపొందించిన మానవ రహిత జలయానాలు కూడా శత్రు స్థావరాలను గుర్తించడంలో ఉపయోగపడుతున్నాయి. రోబోటిక్ వ్యవస్థలు బాంబుల నిర్వీర్యకరణ వంటి ప్రమాదకర కార్యక్రమాల్లో ఉపయోగపడుతున్నాయి. ఈ అన్ని వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసే విధంగా రూప కల్పన చేయబడి, మానవ ప్రమేయాన్ని తగ్గించడంతో పాటు సమర్థతను పెంచుతున్నాయి.

### అక్షరమా.. సేద్యమా?

### ఆపరేషన్ సిందూర్.. ఉత్తమ ఉదాహరణ

ఇటీవల జరిగిన పాక్‌పై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఈ పరిణామాలకు ఉత్తమ ఉదాహరణ. పాకిస్తాన్ డ్రోన్ల ముప్పును నాలుగు రోజుల్లో సమర్థంగా ఎదుర్కొన్న భారత్, పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. డ్రోన్లు భారత్ గగనతలాన్ని తాకక ముందే నిర్వీర్యం చేయడం దేశ రక్షణ వ్యవస్థ సామర్థ్యాన్ని తెలియజేసింది. ఈ సందర్భంలో పాకిస్తాన్ చైనా సాంకేతికతపై ఆధారపడినప్పటికీ, భారత్ మాత్రం స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించి విజయవంతంగా వ్యూహాత్మక విజయం సాధించింది.

### స్థానిక ఎన్నికల్లో యువత ఎక్కువగా పోటీ చేయాలి!

### స్వదేశీ సామర్థ్యాన్ని పెంచుతూ..

ప్రస్తుతం భారత ప్రభుత్వం రక్షణ రంగంలో ప్రత్యేక దృష్టి సారిస్తూ బడ్జెట్ కేటాయింపుల్లో పెరుగుదల చేసింది. కొత్త ఆయుధాల కొనుగోలుకు మాత్రమే కాకుండా, స్వదేశీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వడం, 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర భారత్' విధానాల కింద దేశీయ ఉత్పత్తుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తోంది. ఆయుధ తయారీ సంస్థలకు ప్రోత్సాహక రుణాలు, సాంకేతిక సహకారం అందిస్తూ, స్వదేశీ పరిశ్రమల సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నారు. విదేశీ ఆయుధాలపై ఆధారాన్ని తగ్గించుకోవడానికి, దేశీయ పరిశ్రమలను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో భారత సైన్యం ఆధునిక టెక్నాలజీతో కూడిన ఆయుధాలతో సజీవంగా నిలబడేందుకు ఇలాంటి చర్యలు మరింత అవసరం.

# విశాఖ భూకేటాయింపుల్లో భారీ భూకుంభకోణం.....

## జిల్లా వైసిపి అధ్యక్షులు కెకె రాజు డిమాండ్

విశాఖపట్నం : విశాఖపట్నంలో అత్యంత ఖరీదైన భూములను సీఎం చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టడం వెనుక అతిపెద్ద భూకుంభకోణం ఉందని వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు మండిపడ్డారు. విశాఖపట్నం నగరపార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల విలువైన భూములను కారుచౌకగా పలు ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వెనుక ఆయా సంస్థలతో చంద్రబాబుకు ఉన్న లాలూచీ బయటపడుతోందని అన్నారు. తక్షణం ఈ భూకేటాయింపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని పక్కకుపెట్టి, ఈ ప్రాంతంలోని విలువైన ప్రభుత్వ భూములు కాజేసే రాబందుల్లా ప్రభుత్వ పెద్దలు మారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న వేలాది కోట్ల విలువైన భూముల్ని చంద్రబాబు తనవారికి అప్పనంగా ధారాదత్తం చేసే పనిలో ఉన్నారు. అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి మీద వివక్ష చూపిస్తూ ఇక్కడి విలువైన భూములను చంద్రబాబు తన వారికి అప్పనంగా ధారాదత్తం చేసేస్తున్నాడు. విశాఖపట్నం అభివృద్ధి మీద దృష్టిసారిస్తే అమరావతి భూములకి విలువుండదనే ఆలోచనతో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. అమరావతిలో రియల్ ఎస్టేట్ ని డెవలప్ చేసుకోవడంలో భాగంగా విశాఖ అభివృద్ధిని గాలికొదిలేశారు.



### లులు మీద చంద్రబాబుకి ఎందుకంత ప్రేమ?

లులు మాల్ మీద చంద్రబాబు అవ్యాజమైన ప్రేమను కనబరుస్తున్నారు. విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన 13.74 ఎకరాల భూములను 99 ఏళ్లకు చదరపు అడుగు రూపాయిన్నరకే కట్టబెట్టడం వెనుక భారీ అవినీతి దాగి ఉంది. లులూ వంటి మాల్ ఏర్పాటైతే స్థానిక యువతకు వచ్చే ఉద్యోగాలెన్ని, వారి జీతాలు ఎంతుంటాయనేది కనీస అవగాహన లేకుండానే ఇచ్చారని అనుకోవడానికి లేదు. అయినా వేల కోట్ల విలువైన భూములు ధారాదత్తం చేస్తున్నారంటే ఏదో ప్రతిఫలం ఆశించి చేస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది. లులుకు కేటాయించిన 13.74 ఎకరాలకు దాదాపు 40 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు చేయొచ్చు. ఆర్కే బీచ్ ఏరియా దేశంలోనే విలువైన ప్రాంతం. ఇక్కడ చదరపు అడుగు రూ.14వేలకు పైమాటే. ఈ లెక్కన 40 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించే ప్రాజెక్టు విలువ రూ.5,200 కోట్లకు పైమాటే. ఈ 13.50 ఎకరాల్లో అద్భుతంగా నిర్మాణం చేపట్టినా దాని విలువ రూ.1200 కోట్లకు మించదు. ఈ లెక్కన ప్రభుత్వానికి ఏకంగా రూ. 4వేల కోట్లకుపైగానే సంపద సృష్టించగల ఆస్తిని అప్పనంగా చదరపు అడుగు రూపాయిన్నరకే అప్పగించడం విస్మయం కలిగిస్తోంది. 2024 కూటమి ప్రభుత్వం కొలువుదీరాక విజయవాడ నడిబొడ్డున అత్యంత విలువైన ఆర్టీసీకి చెందిన 4 ఎకరాలకుపైగా వందల కోట్ల విలువైన స్థలాన్ని లులు మాల్‌కి కేటాయించారు. ఫొటోలు చూస్తే చంద్రబాబుతో లులు మాల్ యజమానికి ఉన్న సాన్నిహిత్యం ఏంటో అర్థం అవుతోంది. ఆ సాన్నిహిత్యంతోనే రాష్ట్రానికి ఏ ప్రయోజనం చేకూర్చని మాల్‌కి రాష్ట్రంలోని విలువైన భూములను అప్పనంగా పప్పు బెల్లాల్లా కట్టబెట్టేస్తున్నారు. ఖచ్చితంగా ఈ ఒప్పందాల వెనుక క్విడ్ ప్రోకో ఉంది.

### - రియల్ ఎస్టేట్ సంస్థలకు కారు చౌకగా.. ఐటీ కంపెనీకి అధిక ధరకు

ఎటువంటి వేలం లేకుండానే వేల కోట్లు విలువ చేసే భూములను పరిశ్రమల పేరుతో ప్రభుత్వం ధారాదత్తం చేసింది. ఉర్సా వంటి అనామక కంపెనీలకు భూములు కట్టబెట్టినప్పుడు అందరూ తీవ్రంగా వ్యతిరేకించినా ఈ ప్రభుత్వంలో మార్పు రావడం లేదు. కొత్తగా బెంగళూరుకు చెందిన సత్వా గ్రూపు, తెలుగు రాష్ట్రాలో చిట్ ఫండ్ వ్యాపారంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే కపిల్ గ్రూపు, ఏఎన్ఎస్ఆర్ వంటి సంస్థలకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల విలువైన భూమిని పప్పు బెల్లాల్లా అతి తక్కువ ధరకే పంచి పెట్టింది. ఎండాడలో పనోరమ హిల్స్‌లో బహిరంగ మార్కెట్‌లో ఎకరం రూ.100 కోట్లకుపైనే విలువున్న భూమిని బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎకరా రూ. కోటిన్నరకే 30 ఎకరాలు ధారాదత్తం చేశారు. ఎండాడ వద్ద బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.100 కోట్లు పెట్టినా భూమి దొరకని పరిస్థితి. ఇదే కొండపై ఫీనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఐటీ కంపెనీకి మాత్రం ఎకరా రూ.4.5 కోట్లు చొప్పున కేటాయించడం ఏంటో అర్థం కావడం లేదు. సత్వా, కపిల్ రియల్ ఎస్టేట్ సంస్థలు 60 ఎకరాల్లో 2 కోట్ల చదరపు అడుగుల నిర్మాణాల ద్వారా ప్రతి నెలా అద్దెల రూపంలో రూ.80 కోట్లు చొప్పున ఏటా దాదాపు రూ.1,000 కోట్ల ఆదాయం పొందుతాయి. ఐటీ కంపెనీకి అధిక ధరకు కేటాయించి, రియల్ ఎస్టేట్ సంస్థకు చౌకగా కేటాయించడం వెనుక భారీ అవినీతి దాగి ఉందని అర్థమవుతుంది. భవనాలు నిర్మించి కోట్లల్లో అద్దెలు వసూలు చేసే రియల్ ఎస్టేట్ సంస్థలకు ప్రభుత్వం కారుచౌకగా భూములు కేటాయించడంపై అనుమానాలు కలుగుతున్నాయి.

### - సత్వా డెవలపర్స్ కి ఎందుకన్ని రాయితీలు.?

సత్వా డెవలపర్స్ రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా 25,000 మందికి ఉపాధి కల్పిస్తుందని చెబుతున్నారు. వాస్తవానికి ఇక్కడ సత్వా డెవలపర్స్ ఎవరికీ నేరుగా ఉపాధి కల్పించదు. ఈ వెంచర్‌లో ఏర్పాటు చేసే ఐటీ కంపెనీలు మాత్రమే ఉపాధి కల్పిస్తాయి. సత్వా గ్రూపునకు ప్రభుత్వం సబ్సిడీ ధరతో భూమిని కేటాయించడమే కాకుండా ఏపీ ఐటీ, జీసీసీ పాలసీ 4.0 కింద పెట్టుబడి రాయితీ, విద్యుత్ సబ్సిడీ, ఎస్‌జీఎస్టీ మినహాయింపుల పేరుతో అనేక అదనపు రాయితీలు ఇస్తుంది. కేవలం ఐటీ పార్కును అభివృద్ధి చేసే రియల్ ఎస్టేట్ సంస్థకు ఐటీ పాలసీ, జీసీసీ పాలసీ కింద ఎలా రాయితీలను ఇస్తున్నారో ప్రభుత్వం చెప్పాలి. సత్వా అనేది పూర్తిగా రియల్ ఎస్టేట్ సంస్థ. దీనికి ముంబై, పూనే, బెంగళూరు ప్రాంతాల్లో వెంచర్లున్నప్పటికీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధంగా రాయితీలు ఇచ్చిన దాఖలాలు లేవు.

### - మేం ప్రారంభించిన ఇనార్బిట్ మాల్ పూర్తికావొచ్చింది

వైయస్సార్‌సీపీ హయాంలో విశాఖలోని 17 ఎకరాల పోర్టు ల్యాండ్ లో రహేజా గ్రూప్ ఇనార్బిట్ మాల్ నిర్మిస్తుంది. 13 ఎకరాల్లో మాల్‌తో పాటు, నాలుగెకరాల్లో ఐటీ డెవలప్‌మెంట్ జరుగుతోంది. దీనికోసం నాటి మా వైయస్సార్‌సీపీ ప్రభుత్వం రహేజా గ్రూపు నుంచి రూ.133 కోట్లు అడ్వాన్సు లీజు పేమెంట్ తీసుకుని శంకుస్థాపనకు చేయించింది. 2023 ఆగస్టులో నిర్మాణం ప్రారంభిస్తే రెండేళ్లలోనే నిర్మాణం పూర్తి కావొచ్చే దశకు చేరుకుంది. ఇది మా ప్రభుత్వ నిజాయితీ. పెట్టుబడులు తీసుకొచ్చే విధానం, ఉద్యోగాలు కల్పించే ఒప్పందాలు ఇలా ఉంటాయి. ఇనార్బిట్ మాల్ అనేది లులు మాదిరిగా హైపర్ మార్కెట్ కూడా కాదు. ఇందులో అంతర్జాతీయ ప్రమాణాలతో


# వీసీబీ ఛైర్మన్ గా జే.వి.సత్యనారాయణమూర్తి.

## వైస్ ఛైర్మన్ గా చలసాని రాఘవేంద్రరావు



విశాఖపట్నం : సహకార రంగంలో విశాఖకు గుర్తింపును తీసుకొని వచ్చిన 110 సంవత్సరాల విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్, వైస్-ఛైర్మన్లుగా జె.వి.సత్యనారాయణ మూర్తి, చలసాని రాఘవేంద్రరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేడు దేశంలో పనిచేస్తున్న 1472 సహకార అర్బన్ బ్యాంకులలో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద అర్బన్ బ్యాంకు కాగా, దేశంలోని అర్బన్ బ్యాంకులలో ఆర్థిక కార్యకలాపాల రీత్యా మొదటి 10-15 స్థానాలలో నిలిచింది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నగరంలోనూ బ్రాంచిలు కలిగి ఉండడంతో బహుళ రాష్ట్రాల సహకార బ్యాంకు గా మార్పు చెంది రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు సహకార సేవలను అందిస్తున్నది. 1.12 లక్షల మంది షేరుహోల్డర్లు రూ.400 కోట్ల షేరుధనం కలిగి వుండి సైతం ఎటువంటి వివాదాలకు అవకాశం లేకుండా పాలకవర్గ ఎన్నికలు మూడు దశాబ్దాలుగా ఏకగ్రీవంగా జరగడం బ్యాంకు ప్రత్యేకతగా చెప్పవచ్చును. రాజ్యాంగానికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం నియమించిన సహకార ఎన్నికల అథారిటీ విశాఖ జిల్లా కలెక్టర్ ను ఎన్నికల అధికారిగా నియమించడంతో జూన్ 16న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ నోటిఫికేషను అనుసరించి సహకార శాఖ అధికారుల ద్వారా నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అన్ని కేటగిరీలకు సంబంధించి 21 మంది మాత్రమే పోటీలో ఉండడంతో వారంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జూలై 25న ప్రకటించారు. ఛైర్మన్, వైస్-ఛైర్మన్ ఎన్నికను మంగళవారం నిర్వహించగా జె.వి. సత్యనారాయణ మూర్తి ఛైర్మన్ గాను, చలసాని రాఘవేంద్రరావు వైస్-ఛైర్మన్ గాను, డైరెక్టర్లు ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్-ఛైర్మన్లతోపాటు డైరెక్టర్లును మాజీ ఛైర్మన్ మానం ఆంజనేయులు, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అభినందించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ధన్యవాదాలు తెలియజేశారు. తమపై పరిపూర్ణ విశ్వాసం ప్రకటించిన సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.





**2025-2030 మధ్యన బ్యాంకు డైరెక్టర్ల పేర్లు.**

జే.వి.సత్యనారాయణమూర్తి, సిహెచ్ రాఘవేంద్రరావు, సూర్పనేని నాగభూషణ చౌదరి,ఎ.జె. స్టాలిన్ , వీరఘంట చంద్రశేఖర్ , గుళ్ళపల్లి జనార్ధనరావు, చెరువు ఆదినారాయణ శాస్త్రి, కండాపు ప్రసాదరావు, ఉప్పలపాటి పార్వతీ దేవి, చిన్నం కోటేశ్వరరావు, పాల్యం నారాయణ స్వామి, చెలికాని కృష్ణమోహనరావు, ఆచాళ్ళ రామకృష్ణారావు,ఈమని అవని, చుక్కపల్లి రామారావు, నన్నపనేని అంజయ్య, పులిగెడ్డ వెంకట నరసింహమూర్తి, జొన్నలగడ్డ ప్రసాద్ , పిడికిటి మల్లిఖార్జునరావు, కోగంటి శ్రీకాంత్ బాబు, కేసరి నిర్మల.

# హిందుస్తాన్ షిప్‌యార్డ్ చేతిలో 19 వేల కోట్ల ఆర్డర్లు......

**-ఆర్థిక పురోగతి, శ్రేష్ఠత, స్వదేశీకరణ,**

**ఉపాధి కల్పనలో దూసుకెళ్తున్న హెచ్ ఎస్ ఎల్**

**-సి ఎం డి హేమంత్ ఖత్రి**



విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రఖ్యాత సంస్థ హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ ఎస్ ఎల్ ) గత ఐదు సంవత్సరాలలో అన్ని రంగాలలో విప్లవాత్మక పురోగతి సాధించి దేశవ్యాప్తంగా చర్చకు కేంద్రంగా మారింది. వారసత్వంగా లభించిన ప్రజాతంత్ర సంస్థగా ఉన్న హెచ్ ఎస్ ఎల్ ప్రస్తుతం నాణ్యత, డెలివరీ, వినియోగదారుల సంతృప్తి లక్ష్యంగా అభివృద్ధి చెందిన పనితీరు ఆధారిత డైనమిక్ షిప్‌యార్డ్‌గా ఎదిగిందని సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఖత్రి పేర్కొన్నారు. మంగళవారం హెచ్ ఎస్ ఎల్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంస్థ డైరెక్టర్స్ తో పాటు ఆయన పాల్గొని మాట్లాడుతూ సంస్థ ఆర్థిక పురోగతిలో అద్భుతమైన ఎదుగుదల సాధించిందని అన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ 403 కోట్లుగా ఉన్న సంస్థ ఆదాయం, 2024-25 నాటికి రూ 1,783 కోట్లకు చేరుకుంది. ఇదే సమయంలో రూ 85 కోట్ల నష్టాన్ని ఎదుర్కొన్న సంస్థ, క్రమంగా లాభాల్లోకి దూసుకెళ్లి 2024-25 నాటికి రూ 284 కోట్ల లాభాన్ని నమోదు చేయడం గమనార్హం అని,ఇది సంకల్ప బలాన్ని, నాయకత్వ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ప్రతి సంవత్సరం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖతో జరిగే ఎం ఓ యు లో ఉన్న లక్ష్యాలను అధిగమిస్తూ, సంస్థ తన పనితీరుతో క్యాట్( సి ఎ టి )బి నుండి క్యాట్ నుంచి ఎ వర్గానికి ఎదిగింది. ఐ ఎన్ ఎస్ నిస్టార్ నౌకను విజయవంతంగా డెలివరీ చేయడం, సంస్థకు నూతన సామర్థ్యాన్ని చాటిందని అన్నారు.

### కార్యాచరణ శ్రేష్ఠతకు గుర్తింపు....

గత ఐదు సంవత్సరాల్లో షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్, సబ్‌మెరైన్ రీఫిట్ రంగాలలో లిక్విడేటెడ్ డ్యామేజెస్ (ఎల్ డి ) లేకుండా మల్టీ-కాంప్లెక్స్ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. సాఫ్ ఎస్ 4 హెచ్ ఎ ఎన్ ఎ ,ఎవిఇవిఎ మెరిన్ , పి ఎల్ ఎం వంటి ఆధునిక సాంకేతికతలను అమలు చేసి, ఇండస్ట్రీ 4.0 మార్గంలో ముందుకు సాగుతోంది. దీనితో పాటు, 70 మంది అధికారులతో కూడిన డిజైన్ విభాగం ద్వారా స్వదేశీ డిజైన్ల అభివృద్ధికి కూడా దారితీస్తోందని అన్నారు. రక్షణ, వాణిజ్య, గ్రీన్ వెసల్స్, ఆయిల్ గ్యాస్ రంగాలలో హెచ్‌ఎస్‌ఎల్ తన మార్కును ఏర్పాటు చేసింది. రక్షణ శాఖకు అవసరమైన మైన్ కౌంటర్ నౌకలు, ఎల్ పి డి లు, తదుపరి తరం వర్షిప్‌లు నిర్మాణ దశలో ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీ రంగంలో హైడ్రోజన్,ఎలక్ట్రిక్ టగ్‌ల రూపకల్పనతో దేశపు పోర్ట్‌లకు పరిష్కారాలను అందిస్తోందన్నారు.

### అంతర్జాతీయ భాగస్వామ్యంతో శక్తిమంతమైన ఒప్పందాలు......

ఇటలీకి చెందిన ఫైనాకాంటీరి, కొరియా సంస్థ డి ఎస్ ఇ సి తో పాటు, డీఆర్డీవో, బి ఇ ఎం ఎల్ టోషిబా వంటి సంస్థలతో స్ట్రాటజిక్ ఒప్పందాలు చేసుకున్న సంస్థ , దేశీయ సముద్ర రక్షణ వ్యవస్థల్లో భాగస్వామిగా ముందుకు సాగుతోందన్నారు. సబ్‌మెరైన్ మరమ్మత్తుల నుంచి నిర్మాణం దిశగా హెచ్ ఎస్ ఎల్ అడుగులు వేస్తుందని అన్నారు. ఐఎన్ఎస్ సింధుకీర్తి రీఫిట్ విజయవంతం తరువాత, ఐఎన్ఎస్ సింధువిజయ్ యొక్క ఎం ఆర్ ఎల్ సి ప్రాజెక్టును చేపట్టడానికి సిద్ధంగా ఉంది. ఇక నుంచి సబ్‌మెరైన్ నిర్మాణం దిశగా అడుగులు వేస్తూ, మజాగన్ డాక్ షిపబిల్డర్స్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. మేక్ ఇన్ ఇండియా ప్రోత్సాహంతో ఐఎన్ఎస్ నిస్టార్‌లో 80%, ఫ్లోటింగ్ డాక్‌లో 72% స్వదేశీకరణ సాధించింది. రూ 220 కోట్ల విలువైన 39 కీలక ఉత్పత్తులను దేశీయంగా తయారు చేయడం ద్వారా దేశీయ ఎంఎస్ఎంఇ ల అభివృద్ధికి తోడ్పడింది.

### ఉపాధి కల్పనలో కీలక పాత్ర.....

ప్రస్తుతం హెచ్ ఎస్ ఎల్ లో 1,100 మంది ఉద్యోగులు, 3,100 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీటితోపాటు ప్రతి సంవత్సరం 800-900 మంది విద్యార్థులకు శిక్షణ, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్‌లు అందించడం ద్వారా యువతకు అవకాశాలు కల్పిస్తోందన్నారు. గీతం , ఐ ఐ ఎం వైజాగ్, ఐఎంయు వంటి విద్యాసంస్థలతో ఒప్పందాల ద్వారా ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచుతోందన్నారు. అంతేకాకుండా సి ఎం డి నేతృత్వంలో సి ఎస్ ఆర్ నిధులతో సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. సామాజిక సంక్షేమానికి కట్టుబడి ఉందని సంస్థ తెలిపింది. విద్య, ఆరోగ్య, శుభ్రత రంగాలలో సంక్షేమ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలకు మద్దతు అందిస్తోందన్నారు.

### పురస్కారాలు, గుర్తింపులు

గత ఏడాది వ్యవధిలో హెచ్‌ఎస్‌ఎల్ 14 జాతీయ స్థాయి అవార్డులు, గుర్తింపులను అందుకుంది. ఇది సంస్థ యొక్క స్థిరమైన పురోగతి మరియు నాణ్యతపై ఉన్న దృష్టిని స్పష్టం చేస్తోందన్నారు. ఇప్పటికీ స్వయం సమర్థ సంస్థగా నిలిచిన 'హెచ్ ఎస్ ఎల్ , దేశ రక్షణ అవసరాలకు తోడ్పడడమే కాక, ఉపాధి, పరిశ్రమాభివృద్ధి, స్వదేశీకరణ లక్ష్యాలలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశంలోనే కాక, అంతర్జాతీయంగా కూడా నావల్ టెక్నాలజీలో విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతోందని సి ఎం డి హేమంత్ ఖత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్స్ గిరిదీప్ సింగ్, రాకేష్ ప్రసాద్, వెంకటేశ్వర్లు గంటి, కిరణ్, రాజీవ్ ప్రకాష్ పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరీ ఛార్జెస్ వసూలు చేయడానికి వీల్లేదు...

# అలా చేస్తే డీలర్ పై చర్యలు తప్పవు

**ధరల నియంత్రణ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్**



విశాఖపట్టణం, : నిత్యవసర సరకుల విక్రయ ధరలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వినియోగదారులకు పంచదార, బియ్యం, పప్పుదినుసులను సరసమైన ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు లోబడి స్టాక్ నిల్వలను ఉంచాలని, పరిమితికి మించి నిల్వలు ఉంచరాదని చెప్పారు. బియ్యం, పంచదార, పప్పుదినుసుల కాయగూరల ధరల నియంత్రణ, అదుపుపై సమీక్షించి మార్గదర్శకాలు జారీ చేసే నిమిత్తం సివిల్ సప్లై, మార్కెటింగ్, వర్తకులతో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో బియ్యం, పంచదార, పప్పుదినుసల ధరలు క్రమంగా పెరుగుతున్నాయని, ఈ పరిణామంతో ప్రజలపై ఆర్థికంగా భారం పడుతోందని పేర్కొన్నారు. కావున లాభ - నష్టం లేకుండా సరసమైన ధరలకు సరకులను విక్రయించాలని చెప్పారు. పరిమితికి మించి నిల్వలు ఉంచరాదని, వీటిని పరిశీలించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా కమిటీని నియమించామని గుర్తు చేశారు. ప్రజల సౌకర్యార్థం నగర పరిధిలోని 13 రైతు బజార్లలో బియ్యం, పంచదార, పప్పుదినుసులతో కూడిన ప్రత్యేక కౌంటర్లు కొనసాగించాలని డీఎస్వో, మార్కెటింగ్ శాఖ డిడిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటు అధికారులు, అటు వర్తకులు వ్యవహరించాలని, ప్రజలకు సహకరించాలని హితవు పలికారు. ఈ క్రమంలో వర్తకులు వారి సమస్యలను జేసీ దృష్టిలో పెట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని, లాభాపేక్ష లేకుండా విక్రయాలు జరుపుతామని ఈ సందర్భంగా వర్తకులు పేర్కొన్నారు.

### డెలివరీ బాయ్స్ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు

దీపం పథకం అర్హతలపై, నిధుక జమపై ప్రజలకు సవివరంగా చెప్పాలని జేసీ సూచించారు. గ్యాస్ డెలివరీ సమయంలో బాయ్స్ ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలా చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. చెకింగ్ ఇన్స్పెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే గ్యాస్ ఏజెన్సీలకు నోటీసులు ఇవ్వాలని చెప్పారు. సమావేశంలో డీఎస్వో వి. భాస్కర్ రావు, మార్కెటింగ్ శాఖ డిడి శ్రీనివాస్ కిరణ్, డిఎం సివిల్ సప్లైస్ ఎం. శ్రీలత, ఇతర అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వర్తకుల సంఘం ప్రతినిధులు, ట్రేడర్లు, హెూల్ సేలర్స్, రిటైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలకు

# 21 నామినేషన్లు దాఖలు.

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ .



విశాఖపట్నం : ఆగస్టు 6న నిర్వహించే జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు జూలై 29 మధ్యాహ్నం 3 గంటల వరకు 21 నామినేషన్లు దాఖలు అయ్యాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు జూలై 30 ఉదయం 11 గంటల నుండి నామినేషన్ స్క్రూట్ని ని జరిపిన పిదప అదే రోజు అర్హత కలిగియున్న నామినేషన్ జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. ఆగస్టు 2 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. ఆగస్టు 6న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు జరుగుతుందని అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.

## దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద ,

# ఆటో టాక్సీ స్టాండ్ ప్రారంభం...



గాజువాక : పోలీస్ కమిషనర్ డా. శంకబ్రత బాగ్చి డివిజనల్ రైల్వే మేనేజర్ లోహిత్ బోర్హ్వ, కలసి , దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద ఆటో టాక్సీ స్టాండ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభోత్సవం అనంతరం వక్తలు మాట్లాడుచు రైల్వే ప్రయాణీకుల భద్రత మరియు సౌకర్య వంతమైన, నిర్ణీత ధరలతో గమ్యానికి చెరవేయడమే లక్ష్యంగా 24 7 పర్యవేక్షణలో , ఆటో స్టాండ్ లో ఔటవలకు అమర్చిన జిపిఎస్ అనుసనదానం ద్వారా ప్రయాణీకుల భద్రతను పర్యవేక్షించే విదంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పినారు. అంతేకాక ఆటో స్టాండ్ ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా ప్రయాణీకులకు పూర్తి భద్రతఅందిస్తున్నామన్నారు. ఆటో టాక్సీ స్టాండ్ ఏర్పాటుకు సహకరించినటువంటి దాతలు, కంటైనర్ రీమోడలింగ్ కి సహకరించిన తాండవ లక్ష్మీ ఇంజనీరింగ్ అధినేత శరత్ ని, కామెరాలు అందించిన సినర్జీస్ కంపెనీ ఆనంద్ ని, ఆటో లకి జిపిఎస్ సౌకర్యం అందించిన చాలమాజీ ప్రాజెక్ట్స్ అధినేత విశ్వేశ్వర రావు తిరుమల స్టీల్ ఎంటర్ప్రైస్ అదినేత రాంజీ , డా. శంకబ్రత బాగ్చి. లోహిత్ బోర్హ్వ, సత్కరించి సేవ తత్పరతను కొనియాడారు . ఈ కార్యక్రమంలో డిసిపి డి.మేరీ ప్రశాంతి, ఎ డి సి పి. కె. ప్రవీణ్ కుమార్ ఏసిపి. వై.శ్రీనివాసరావు దువ్వాడ స్టేషన్ హౌస్ ఆఫీసర్, కే..మల్లేశ్వర రావు, వారి సిబ్బంది మరియు రైల్వే పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నేరాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం....

# పెందుర్తి సిఐ సతీష్ కుమార్....



విశాఖపట్నం : పెందుర్తి సుజాతనగర్ కార్మికనగర్ కాలనీలో నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.. డిజిటల్ యుగంలో సాంకేతిక అభివృద్ధితోపాటు సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్అన్నారు. "గురుతు తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్, అనుమానాస్పద మెసేజులు, వాట్సాప్ లింకులు వంటివి మోసాలకు దారితీయవచ్చు. అలాంటి సందర్భాల్లో స్పందించకుండా వెంటనే బ్లాక్ చేయాలి. వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పటికీ ఇతరులతో పంచుకోవద్దు," అని సూచించారు. "పిల్లలకి స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని పరిమిత పరచాలి. తల్లిదండ్రులు వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలి," అని హితవు పలికారు. "మహిళలపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే, వెంటనే పోలీసులను సంప్రదించాలి. ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు," అని హామీ ఇచ్చారు. గంజాయి, మత్తు మందులకు ఎవరూ బానిసలు కాకూడదని, వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలు మరియు చట్టం ప్రకారం విధించే శిక్షల గురించి కూడా విపులంగా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో గ్రామస్తులు, మహిళలు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా, సైబర్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించనున్నట్లు ఇన్‌స్పెక్టర్ గారు తెలిపారు.

# శ్రీశైలంలో అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.



ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం.శ్రీశైలంలోని అంగన్వాడి రెండో సెంటర్లో ఆయా పోస్టులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అంజలి తెలిపారు ఐసిడిఎస్ ఆత్మకూరు ప్రాజెక్టు అధికారిని ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు -1. ఆయలు-5 నియమాంకాలపై ఉత్తర్వులు జారీ అయినట్లు పేర్కొన్నారు. శ్రీశైలంలోని అంగన్వాడి-2 సెంటర్ ఆయా పోస్టులకు స్థానికంగా అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలి.

# ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం







దేవనకొండ : దేవనకొండ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్వైజర్ గా పనిచేస్తూ దేవనకొండ మండల ప్రజలకు ఎన్నో సేవలు అందించిన హనుమంతమ్మకు ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమమునకు దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేస్తున్నటువంటి అధికారులు ప్రతి గ్రామంలో పనిచేస్తున్నటువంటి ఏఎన్ఎం వర్కర్స్ మరియు మహిళా డాక్టర్స్ ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమమును దిగ్విజయముగా జరిపించడం జరిగింది అందుకు సూపర్వైజర్ హనుమంతమ్మ హాస్పిటల్స్ సిబ్బందికి మరియు వర్కర్స్ కు అందరికీ తన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# 83వ దినోత్సవాన్ని జరుపుకున్న సీనియర్ పాత్రికేయులు ఇబ్రహీం.




పీలేరు : పీలేరు పట్టణానికి సంబంధించిన వివిధ దినపత్రికల్లో పనిచేసి జూలై 1న 83వ వసంతం లోకి అడుగు పెడుతున్న సీనియర్ జర్నలిస్ట్ ఇబ్రహీం. 83 సంవత్సరాల వయసులో పత్రికా విలేకరుగాకొనసాగుతూ వార్తలు సేకరించి పత్రికకుపంపుతూ 83 వయసులో కూడా అలుపెరుగని యువకుల్లా ప్రతిరోజు కాలినడకన దినపత్రికను పంపిణీ చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలనుండి సమాచారాన్నిసేకరించి ప్రజలకువార్తల రూపంలో ప్రతిరోజు దినపత్రికను అందజేస్తూ నిత్య యువకుల్లాచలాకిగా ఉత్సాహంగా ఉల్లాసంగా సంపూర్ణఆరోగ్యవంతుల్లాగా ఇప్పటికీ కళ్ళజోళ్ళు గాని పంటిసమస్యలుగానీ దరిచేర నీయకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ యువకులతోపత్రిక రంగంలో పోటీ పడుతూ ఇప్పటికీ తగ్గేదెలా అన్నట్లు వ్యవహరిస్తుంటాడు. ఈ సీనియర్ జర్నలిస్ట్.1955 అప్పట్లో డిగ్రీ పట్టా పొందిన విద్యావంతుడుగా పేరుపొందిన ఇబ్రహీం కొంతకాలం రెవిన్యూ సంస్థలో పని చేసిన అనుభవం. తన సహచరులు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సక్రమంగా నడవలేని పరిస్థితిలో ఉంటే తను మాత్రం చలాకిగా ప్రతిరోజు కాలినడకనే ప్రయాణం చేస్తుంటాడు. దశాబ్దాలుగా రాజకీయ పార్టీలకు ఇబ్రహీం జిక్రియ అంటే తెలియనివారులేరు రాజకీయాలలోని అన్ని పార్టీలకు సుపరిచితుడు. కొంతకాలం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పిఆర్వోగా కొనసాగిన అనుభవం ఉంది. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర సమయంలో చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంట పాదయాత్ర చేసిన అనుభవం.ఈ వయసులో కూడా పత్రికారంగంపై ప్యాషన్ పెంచుకున్నాడు. తను ప్రాణం ఉన్నంతవరకు పత్రికా రంగంలో కొనసాగతానని అంటుంటాడు.నాటి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఏపీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావునుండి నల్లారి అమర్నాథ్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,కిషోర్కుమార్ రెడ్డి, కాంగ్రెస్ఎమ్మెల్యే సైపుల్ల బేగ్, వైసీపీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, అందరికీ వార్తలు రాసిన వ్యక్తిగా సుపరిచితుడు. 47 సంవత్సరాల జర్నలిజంలో అనుభవం 83 సంవత్సరాల వయసులో జర్నలిస్టుగా కొనసాగుతున్న( జిక్రియ) ఇబ్రహీం ఆరోగ్యరహస్యం నడక సమయానికి ఆహారం తీసుకోవడం నిద్ర పోవడంఅని అన్నారు. రాష్ట్రంలో 83 సంవత్సరాల వయసులో విలేఖరిగా కొనసాగుతున్న ఏకైక వ్యక్తి ఇబ్రహీం అని, మంగళవారం జెండామాను వీధి నెహ్రూ బజార్లో భాకరాపేటకు చెందిన మతవల్లి షాజహాన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచులు సమీయాన సఫీ, హుమయూన్ భాష, పాత్రికేయులు పఠాన్ జాకీర్ నాగరాజా సురేంద్ర జాకీర్ చంద్ర శేఖర్ రాజు, గోపి రామానుజులు సాక్షి రవి, హఫీజుల్లా, ప్రభాకర్, తులసి కృష్ణ ఏఎంసి డైరెక్టర్ జీకే నాయుడు, బుజ్జు, సాహింషా, టి ఎల్ వెంకటేష్, ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.


# అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారు.



కర్నూలు సిటీ :: ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న వైద్యులను సన్మానించడం అభినందనీయమని జనరల్ సర్జన్ డాక్టర్ ప్రణీత్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ,బాల సాయి కంటి ఆసుపత్రుల సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్య వైద్యశాల ఆవరణలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో డాక్టర్లు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పని చేసిన విధానం ఆదర్శనీయమన్నారు .నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యులు తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఉచిత వైద్య శిబిరాలు సైతం నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు. వైద్యరంగంలో సేవలు అందిస్తూ, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న లయన్ డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ ప్రభాకర్,డాక్టర్ రంగనాయకులు ,డాక్టర్ బాలఈశ్వరయ్యలను డాక్టర్ బి .సి రాయ్ లైఫ్ టైం అచివ్ మెంట్ అవార్డ్ ఇన్ హ్యూమాని టేరియన్ మెడికల్ సర్వీసెస్ అవార్డును నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం గైనకాలజీ వైద్యులు డాక్టర్ ప్రత్యూష, జనరల్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రవితేజ ,అనస్తీసియన్ డాక్టర్ జోష్నా, పీడియాట్రిషన్ డాక్టర్ విజయ్ కుమార్ లను లయన్స్ క్లబ్ మరియు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబర్లు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ నాగరాజు, లయన్స్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ గౌరవ అధ్యక్షులు లయన్ కే. డీ.జే బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్నిక విజయవాడలో





: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక కోసం విజయవాడలో నిర్వహించిన సంఘటన పర్వలో సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి పాల్గొన్నాను. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యురాలు.మైనారిటీ మోర్చా మోమిన్ షబానా మాట్లాడుతూ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుత అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే దిశగా కొత్త అధ్యక్షుల ఎన్నిక జరిగింది. రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి భవిష్యత్తులో పార్టీని సొంతంగా రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చే దిశగా ఇది కీలక అడుగు కానుంది. కొత్త అధ్యక్షులు , పీవీఎన్ మాధవ్ కి శుభాకాంక్షలు. ఆయన సమర్థ నాయకత్వంలో పార్టీ మరింత విస్తరిస్తుందని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో విజయవాడ బిజెపి ఇన్చార్జ్ నర్సింగ్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ లింగన్న , తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడిన ఘటనలో శిక్ష

- పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేలు జరిమాన.
- కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు తీర్పు వెలువరింపు.
- గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం .

కర్నూలు : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. నిందితుడు షేక్ చాంద్ బాషా (21 సం.రాలు) , అమరావతి నగర్, ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా కు చెందిన వాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు . నిందితుడు షేక్ చాంద్ భాషా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఒక మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. కర్నూలు జిల్లా , పత్తికొండ పట్టణం కు చెందిన మైనర్ బాలిక తల్లి బోయ లక్ష్మీ ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7 వ తేదీన పత్తికొండ యుపిస్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 64 / 2021 %బ/o 366 (ూ) , 376(2)(×)(చీ) ఖూజ ఖఅ౧ ూవషె 6 శీట తీ/ష 17 శీట% పోక్సో యాక్ట్ 2012 నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు.



## అప్పటి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు.

అన్ని కోణాల్లో విచారించి , నేరం రుజువు కావడంతో కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఇ.రాజేంద్రబాబు నిందితుడు షేక్ చాంద్ భాషా కు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టని యెడల 6 నెలలు జైలు శిక్ష పొడగిస్తారని తెలిపారు. తక్కువ కాల వ్యవధిలోనే ఈ కేసులో ట్రైల్ను పూర్తిచేసి సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టుటకు కృషి చేసిన పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య ను, పత్తికొండ యుపిఎస్ సిఐ జయన్న లను ఎస్పీ అభినందించారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించి ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పి.పి సి . వి శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి , పత్తికొండ కోర్టు కానిస్టేబుల్స్ పి.ఎమ్. డి హనీఫ్ లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ లకు వేతనాల పెంపుకై జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

## కే వెంకటమ్మ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిఐటియు

కర్నూలు జిల్లా : ఎమ్మిగనూరు జులై 1 మంగళవారం అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ మహాసభ జరిగింది ఈ సభకు కే శైలజ అధ్యక్షత వహించినారు ముఖ్య అతిథులుగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కే వెంకటమ్మ ప్రాజెక్టు కార్యదర్శి బి గోవర్ధనమ్మ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రభుత్వ సంస్థలు ఏళ్ల తరబడి గర్భవతులకు బాధితులకు జీరో సిక్స్ పిల్లలకు ఈడు పిల్లలకు వీరికి పౌష్టికాహారం బాలామృతం పాలు గుడ్లు అనేక రకాలుగా సేవలందిస్తున్నారని కరోనా సమయములో ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు అందించారని రక్తహీనత ఉన్నవారికి రక్త అభివృద్ధి అయ్యేవరకు కృషి చేస్తారని ఇటువంటి శ్రామిక మహిళలకు కనీస వేతనం లేక గ్రాత్యుటీ లేక పెన్షన్ లేక మెడికల్ సెలవు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చిన్నచూపు చూస్తుందని ప్రస్తుతం ధరలు పెరుగుదల దృశ్య వేతనాలు పెంచటం లేదని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి వాళ్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాట్యూటీ పెన్షన్ ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ నరేంద్ర మోడీ గారు అంగన్వాడీ మహిళల పట్ల శ్రద్ధ చూపడం లేదని పార్లమెంట్లో వేతనాలు గురించి మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తపరిచారు కేంద్రంలో రాష్ట్రంలో పలుమార్లు ప్రభుత్వాలు మారిన అంగన్వాడి శ్రామిక మహిళల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు కూటమి ప్రభుత్వం అంగన్వాడీలు చేపట్టిన 42 రోజుల సమ్మెలో ప్రస్తుత సీఎం విద్యాశాఖ మంత్రి అంగన్వాడీలకు కనీస వేతనం ఇస్తామని గ్రాచ్యూటీ పెన్షన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ సంవత్సరం దాటిన అంగన్వాడీ మహిళల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని అన్నారు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల వేతనాల పెంపుపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నందున మరియు కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ చట్టాలను కార్మిక వ్యతిరే కంగా తెచ్చారని అందువల్ల జూలై 9న అంగన్వాడీల వేతనాల పెంపు కొరకు పెన్షన్ గ్రాజువిటీ కొరకు దేశవ్యాప్తంగా చేపట్టిన అంగన్వాడీల సమ్మె జయప్రదం చేయాలని వర్కర్స్ కు హెల్పర్స్ కు పిలుపునిచ్చారు అనంతరం ఎమ్మిగనూరు ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నూతన కమిటీని



ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కే శైలజ ఉపాధ్యక్షులు బి నీరజ ఉపాధ్యక్షులు అరుణ ప్రధాన కార్యదర్శి బి గోవర్ధనమ్మ సహాయ కార్యదర్శి ఎస్ నాగలక్ష్మి సహాయ కార్యదర్శి బి పద్మ సహాయ కార్యదర్శి ఎం మల్లేశ్వరి యు యం నాగలక్ష్మి కమిటీ సభ్యులు వరలక్ష్మి తులసి లతా బండ విజయలక్ష్మి శారద లక్ష్మీదేవి షమీం జయమ్మ పూర్ణ జై తూన్ హేమలత తదితరులను కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# తిరుపతి సిజిఎస్టీ కమిషనరేట్ 8వ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన శ్రీసిటీ ఎండీ
- పన్నుల చెల్లింపులలో అగ్రశ్రేణి సంస్థలుగా ఇసుజు మోటార్స్, మరికొన్ని సంస్థలకు అవార్డులు

రాయలసీమ న్యూస్ : తిరుపతిలోని సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (సిజిఎస్టి) కమిషనరేట్ పరిధిలో వస్తు సేవల పన్ను (జిఎస్టి) 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుపతి కార్యాలయ ఆవరణలో "సరళీకృత పన్నులు, పౌరుల సాధికారత" అనే థీమ్పై ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన అవార్డుల కార్యక్రమంలో పన్నుల చెల్లింపులలో అగ్రశ్రేణి సంస్థలుగా గుర్తించిన ఏడుగురిలో శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు అవార్డు దక్కింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తిరుపతి కమిషనరేట్ అదనపు కమిషనర్ ఆర్.దినకరన్ సమక్షంలో గుంటూరు ఆడిట్ కమిషనర్ పి.ఆనంద్ కుమార్ ఎంపిక చేసిన సంస్థలకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన పన్ను




విధానాల ద్వారా ఆర్థిక వృద్ధిని నడిపించడంలో పరిశ్రమల చురుకైన సహకారాన్ని ప్రశంసించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అత్యంత ముఖ్యమైన ఆర్థిక సంస్కరణలలో ఒకటిగా పేర్కొన్నారు. దీని ద్వారా 17 పన్నులు, 33 సెస్సులను ఏకీకృత చట్రంలోకి తెచ్చి 'ఒక దేశం, ఒక మార్కెట్' ఆర్థిక వ్యవస్థకు పునాది వేసిందన్నారు. ఈ సంస్కరణ పారదర్శకతను పెంచిందని, గతంలో ఉన్న సంక్లిష్టతలు మరియు అవరోధాలను తొలగించిందని తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు అనుకూలమైన వ్యవస్థగా మారిందన్నారు. సంస్థలు దీనిని మరింత ప్రోత్సహిస్తూ స్వావలంభన, ఆత్మనిర్భర భారత్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమానికి ఆహ్వానించినందుకు అధికారులకు ధన్యవాదములు తెలుపుతూ, శ్రీసిటీ తరహా పారిశ్రామిక కేంద్రాలలో కీలక పాత్రను డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. బాధ్యతాయుతమైన వ్యాపార వృద్ధికి వీలు కల్పించడంతో పాటు పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందించడంలో %+ూ% దోహదపడుతోందన్నారు. తిరుపతి కమిషనరేట్ పనితీరును ప్రశంసించారు. శ్రీసిటీ సంస్థకు అవార్డు రావడం ఇక్కడ స్థిరమైన అభివృద్ధి కేంద్రీకృత పర్యావరణ వ్యవస్థకు అద్దం పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అధికారులు మరియు పరిశ్రమ వర్గాల మధ్య మరింత బలమైన సహకారాన్ని కాంక్షిస్తూ భవిష్యత్తులో శ్రీసిటీలో దినోత్సవ వేడుకను నిర్వహించాలని ప్రతిపాదించారు. ఇసుజు మోటార్స్తో పాటు, అమర రాజా ఎనర్జీ మొబిలిటీ, రాక్మ్యాన్ ఇండస్ట్రీస్, ఎలక్ట్రానిక్స్, ప్రాజెక్ట్స్, కెమికల్స్, లక్ష్మీ4 ఎగ్జిమ్స్ మినరల్స్ తదితర సంస్థలు అవార్డులు అందుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ వ్యాపార సంస్థల, పరిశ్రమల ప్రతినిధులు, టాక్స్ నిపుణులు పాల్గొన్నారు.


# "కే ఎం సి యందు ఘనంగా డాక్టర్స్ డే"

## "గురువులు సీనియర్ డాక్టర్స్ ఆదర్శవంతులు"..



కర్నూలు : వైద్య కళాశాలలో టీచింగ్ డాక్టర్స్ కు వారి గురువులు సీనియర్ వైద్యులే ఆదర్శవంతులని వారి అడుగుజాడల్లోనే నేటి విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించడం జరుగుతుందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కి చిట్టి నరసమ్మ మరియు హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జూలై 1వ తేదీ నేషనల్ డాక్టర్స్ డే ను పురస్కరించుకొని కాలేజీలోని కౌన్సిల్ హాల్ యందు సీనియర్ వైద్యులు తమ గురువులను ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్లు లు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. సీనియర్ వైద్యులు డాక్టర్ సుదర్శన్,డాక్టర్. నిరుపమ,డాక్టర్ జిక్కి, డాక్టర్ గఫూర్, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్. జాహ్నవి, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ గిడ్డయ్య, డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ సీతారామయ్య, లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరి చరణ్, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ రేణుకా దేవి, డాక్టర్ విజయనంద బాబు, డాక్టర్ సింధియా శుభప్రద మరియు వివిధ విభాగాదిపథులు, ప్రొఫెసర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కొరటాల సత్యనారాయణ19వ వర్ధంతి సందర్భంగా.




ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని స్థానిక సిపిఎం పార్టీ ఆఫీసు నందు పార్టీ అగ్ర నాయకుల్లో ఒకరైన కొరటాల వారి ఆశయాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుకు తీసుకువెళ్లాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు , వి. యేసు రత్నం, నరసింహ నాయక్ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ లు కోరారు. మంగళవారం పట్టణంలోని డాక్టర్ ఏ ధనుంజయ మీటింగ్ హాల్ నందు కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ 19వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమృతలూరు మండలం ప్యాపరు గ్రామంలో పిచ్చయ్య, శేషమ్మలకు భూస్వామ్య కుటుంబంలో జన్మించారన్నారు. పుట్టింది భూస్వామ్య కుటుంబంలోనైనా పెరిగింది ప్రజల మధ్య పని చేసింది శ్రామిక జనం కోసం హైస్కూల్లో డి టెన్షన్ విధానానికి వ్యతిరేకంగా 11 రోజులు విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించారు. ఆయన వయస్సు పెద్దది సీనియర్ కమ్యూనిస్టు అయిన జూనియర్లతోనూ యువతి యువకులతోను కలిసిపోయేవారు ఆయన క్షేత్రస్థాయి నుంచి పైకి ఎదిగి వచ్చిన నాయకుడన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీ వైపు రాజకీయాల వైపు ఆకర్షితులై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని రైతు చేనేత రంగాల్లో పోరాట యోధుడిగా కొరటాల ఎనలేని కృషి చేశారని 1952లో తెనాలి ఎంపీగా పోటీ చేసి కేవలం 1100 స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓడిపోవడం జరిగింది. తరువాత 1962, 1978లో రేపల్లె శాసనసభ్యులుగా గెలిచి ఉమ్మడి రాష్ట్రంలోని కష్టజీవులు సమస్యలను చట్టసభలో గల నాయకుడు అని అన్నారు. విప్లవోద్యమానికి అంకితమై పని చేసేందుకు ఆయన స్ఫూర్తి ఈ తరానికి ఎంతగానో తోడ్పడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ , నాయకులు మా భాష,డి రామ్ నాయక్, ఏ సురేంద్ర, కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు,నాయకులు దినేష్, సామేలు, పుల్లయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తికేయునికి షష్టి పూజలు





: మద్దికేర :- మండలకేంద్రమైన మద్దికేర గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి షష్టి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు విజయ్ ప్రసాద్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ షష్టి ని పురస్కరించుకొని అర్చకుల బృందం వేకువ ఝాముననే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలమూర్తికి పంచాంభృత అభిషేకం, విభూది, కుంకుమ, చందనాల తొ అభిషేకాదులు నిర్వహించామన్నారు. తమలపాకులతొ పూజ చేసి, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసామన్నారు. గంధపుష్ప ధూపదీప నైవేద్యాలు సమర్పించి మంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శనం కల్పించామన్నారు. వివిధ గ్రామాలనుండి భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి ముడుపులు, కానుకలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తదులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వాదం చేశారు. హెూలేబిడు గ్రామానికి చెందిన వంటమాస్టర్ భక్తులకు అన్నప్రసాదం వితరణ గావించారు.

# హిందూ స్మశాన వాటికకబ్జా దారికొచ్చింది.



కర్నూలు జిల్లా : ఎమ్మిగనూరు జులై 1 మంగళవారం పట్టణంలోని హిందూ శ్మశాన వాటికలో రోడ్డు నిర్మించాలని గతంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఇందుకు వైసీపీ, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇందుకు తొమ్మిది లక్షలు చేతులు మారాయని ఆరోపణ వచ్చింది. మున్సిపల్ తీర్మానం ఆమోదించేరోజు రెండు పార్టీలు మౌనంగా ఉండి విషయం బయటకు వచ్చిన తర్వాత తొమ్మిది లక్షల లావాదేవీలు బయటకు వచ్చాయి. ఇదంతా మున్సిపల్ కమిషనర్ కు తెలియకుండా జరగదు. నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో శ్మశానంలో రోడ్డు తీర్మానాన్ని రద్దు చేసినా... జరిగిన అక్రమం పై కమీషనర్ ను నిలదీయాల్సింది పోయి ఇరు పార్టీలు ఉద్దేశపూర్వకంగా బీజేపీ ఖండువా పై ప్రయోజనం లేని చర్చ చేసి ప్రచారం చేసుకొన్నారు. హిందూ శ్మశానంలో ఇంకా కొన్ని గుడిసెలు ఆక్రమణలు వున్నాయి. ఈ గుడిసివాసులకు రిజిస్ట్రేషన్ వేరే సర్వే నెంబర్ లో చేసి స్థలం శ్మశానం లో చూపించి దొంగ రియల్టర్ మోసం చేశాడు. ఇటువంటి దుర్మార్గుల పై కమిషనర్ పోలీస్ కేసులు నమోదు చేయాలి.. కాని...కమీషనర్ ఆక్రమణల పై ఎటువంటి చర్యలు తీసుకోడని ఆక్రమణ దారులకు తెలుసు...తనపై ఉన్న తాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోరని కమీషనర్ కు తెలుసు. కోనేరు నాగేంద్ర ప్రసాద్

# కొటక్ మహీంద్రా ప్రాఫిట్ డౌన్





కొటక్ మహీంద్రా బ్యాంక్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,472 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది నమోదైన రూ.7,448 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. రిటైల్ కమర్షియల్ వాహనాలకు ఇచ్చిన రుణాలు మొండి బకాయిల జాబితాలోకి చేరడం వల్లనే లాభాల్లో భారీ గండిపడిందని పేర్కొంది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.1,200 కోట్ల నిధులను కేటాయించింది.

## రూ.8.67 లక్షల కోట్లు..
## ఒక్కరోజే సెన్సెక్స్ 721 పాయింట్లు పతనం

రెండు రోజుల్లో మదుపరులు నష్టపోయిన సంపద

భారీగా క్షీణించిన దేశీయ స్టాక్ మార్కెట్లు



అమ్మకాల ఒత్తిడిలో ఆర్థిక, ఐటీ, చమురు రంగాల షేర్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో నష్టాలపాలయ్యాయి. దీంతో కేవలం రెండు రోజుల్లోనే మదుపరుల సంపద దాదాపు రూ.9 లక్షల కోట్లు హరించుకుపోయింది. శుక్రవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.08 పాయింట్లు లేదా 0.88 శాతం పడిపోయి నెల రోజుల కనిష్ఠాన్ని తాకుతూ 81,463.09 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 786.48 పాయింట్లు దిగజారింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 225.10 పాయింట్లు లేదా 0.90 శాతం కోల్పోయి నెల రోజుల కనిష్ఠ స్థాయిని సూచిస్తూ 24,837 వద్ద నిలిచింది. గురువారం సెన్సెక్స్ 542.47 పాయింట్లు, నిఫ్టీ 157.80 పాయింట్లు పడిపోయాయి. సెల్లింగ్ ప్రెషర్‌తో.. మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేయడంతో ఆర్థిక, ఐటీ, చమురు-గ్యాస్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొన్నది. దీనికితోడు విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో మార్కెట్లు మరింతగా నష్టపోయాయని తాజా ట్రేడింగ్ సరళిని ఈక్విటీ విపణుల్లోని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రంగాలవారీగా.. యుటిలిటీస్, పవర్, చమురు-గ్యాస్, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, మెటల్ రంగాల షేర్లు 2.37 శాతం నుంచి 1.64 శాతం వరకు నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్‌లో నమోదైన సంస్థల్లో బజాజ్ ఫైనాన్స్ షేర్ విలువ గరిష్ఠంగా 4.73 శాతం పడిపోయింది. క్యూ1 ఆర్థిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు పెట్టుబడులకు ఆసక్తి చూపలేదు. పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, టాటా మోటర్స్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్ల విలువ కూడా పెద్ద ఎత్తునే దిగజారింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.88 శాతం, మిడ్‌క్యాప్ 1.46 శాతం చొప్పున క్షీణించాయి.


**రూ.8,67,407 కోట్లు ఆవిరి**

గత రెండు రోజుల్లో స్టాక్ మార్కెట్లలో నమోదైన నష్టాలు.. లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపదను ఆవిరి చేశాయి. వరుసగా గురు, శుక్రవారాల్లో సెన్సెక్స్ 1,263.55 పాయింట్లు, నిఫ్టీ 382.90 పాయింట్లు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బీఎస్ఈ నమోదిత ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల మార్కెట్ విలువ రూ.8,67,406.75 కోట్లు హరించుకుపోయి రూ.4,51,67,858.16 కోట్ల (5.22 ట్రిలియన్ డాలర్లు)కు పరిమితమైంది. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) గడిచిన రెండు రోజుల్లో రూ.4,500 కోట్లకుపైగా పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం గమనార్హం.

**క్రమేణా క్షీణిస్తున్న ఫారెక్స్ నిల్వలు**

దేశంలో విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు ఈ నెల 18తో ముగిసిన వారం రోజుల్లో మరో 1.183 బిలియన్ డాలర్లు క్షీణించాయి. దీంతో 695.489 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని ఆర్బీఐ శుక్రవారం ప్రకటించింది. అంతకుముందు వారం కూడా 3.064 బిలియన్ డాలర్లు పడిపోయాయి.

## ఉద్యోగులకు షాక్ ఇవ్వనున్న ఇంటెల్..
## త్వరలో 25 వేల మంది తొలగింపు..!




ప్రముఖ చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో సంస్థ భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తోంది. ఇంటెల్ తాజాగా భారీగా ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ది న్యూయార్క్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం.. సంస్థ త్వరలోనే 25,000 మందికిపైగా ఉద్యోగులను తొలగించనుంది. ప్రస్తుతం 1,08,900 మంది ఉద్యోగులున్న ఈ సంస్థ.. 2025 చివరి నాటికి ఉద్యోగుల సంఖ్యను 75,000కి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇంటెల్ ఇప్పటికే సుమారు 15 శాతం అంటే సుమారు 15,000 ఉద్యోగాలను తగ్గించింది. గతేడాది 15 వేలకంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించింది. ఈ ఉద్యోగ కోతలు లేఆఫ్‌లు, సహజ విరమణలు, ఇతర చర్యల ద్వారా జరుగుతాయని నివేదిక వెల్లడించింది. 2025 రెండో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తూ ఇంటెల్ ఉద్యోగుల తొలగింపును ధృవీకరించింది. పునర్నిర్మాణ ఖర్చులతో సహా కంపెనీ 2.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో ఆదాయం 12.9 బిలియన్ డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. ప్రస్తుత త్రైమాసికంలో సంస్థ ఆదాయం 12.6 బిలియన్ డాలర్ల నుంచి 13.6 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని అంచనా వేస్తోంది. ఇంటెల్ సీఈవో లిప్-బు టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో సంస్థ ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను ప్రస్తావించారు. గత కొన్ని నెలలుగా పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నాయన్నారు. సంస్థను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, ప్రతి స్థాయిలో జవాబుదారీతనం పెంచడానికి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రూ.10 లక్షలలోపే 7 సీటర్స్ కార్లు.. పవర్ ఫుల్ ఇంజన్.. బెస్ట్ ఫీచర్స్!







భారతదేశంలోని పెద్ద కుటుంబాలకు ఏడు సీట్ల కార్లు బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ కార్లు సరసమైన ధరకు మంచి స్థలం, సౌలభ్యాన్ని అందిస్తాయి. మారుతి, రెనాల్ట్, మహీంద్రా, సిట్రోయెన్, టయోటా, కియా వంటి బ్రాండ్ల నుండి అనేక కార్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ రూ. 15 లక్షల లోపు ధర కలిగిన 10 అత్యంత సరసమైన ఏడు సీట్ల కార్ల జాబితా గురించి తెలుసుకుందాం. రెనాల్ట్ ట్రైబర్, రూ. 6.3 లక్షలు - 9.17 లక్షలు: ఈ చిన్న చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది 72 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే 1-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. మధ్య సీట్లు 60:40 నిష్పత్తిలో విభజించింది కంపెనీ. ముందుకు, వెనుకకు కదిలించుకోవచ్చు. అలాగే వంగినట్లుగా కూడా సెట్ చేసుకోవచ్చు. చివరి సీటును సులభంగా యాక్సెస్ చేయవచ్చు. సామాను కోసం స్థలం చేయడానికి సీట్లను తీసివేయవచ్చు.




1 / 6

కియా కేరెన్స్, రూ.11.41 లక్షలతో ప్రారంభం: ఇది 115 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే 1.5-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది స్టైలిష్, సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది పెద్ద కుటుంబాలకు మంచిది. ఇవి పెద్ద కుటుంబాల అవసరాలను తీరుస్తాయి. ట్రైబర్ తక్కువ ధర లేదా ఎర్టిగా సౌకర్యం వంటి ప్రతి మోడల్ దాని స్వంత ప్రత్యేకతను కలిగి ఉంటుంది. మీ అవసరానికి అనుగుణంగా ఎంచుకోండి.

2 / 6

మారుతీ ఎర్టిగా, రూ. 9.12 లక్షలు - 13.41 లక్షలు: ఈ కారులో 1.5-లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది 103 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని డోర్స్ వెడల్పుగా ఉంటాయి. దీని వలన లోపలికి, బయటికి వెళ్లడం సులభం అవుతుంది. ముందు సీట్లు సౌకర్యవంతంగా ఉంటాయి. మధ్య సీట్లను వెనుకకు జారవచ్చు. మధ్యలో ఉన్న పెద్ద కిటికీ ఉంటుంది. చివరి సీటులో ఇద్దరు వ్యక్తులు సౌకర్యవంతంగా కూర్చోవచ్చు. ఇక్కడ వెంట్లు, ప్- ఛార్జింగ్ పోర్ట్‌లు కూడా ఉన్నాయి.

3 / 6

మహీంద్రా బొలెరో, రూ. 9.81 లక్షలు - 10.93 లక్షలు: 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ కలిగిన ఈ కారు 76 హార్స్‌పవర్‌ను అందిస్తుంది. ఇది పాత డిజైన్‌తో కూడుకున్నది. తక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది. ఎత్తు ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కడం, దిగడం కష్టం. ముందు, మధ్య సీట్లు అంత సౌకర్యవంతంగా ఉండవు. చివరి సీట్లు పిల్లలకు మంచివి. దీని ధర సుమారు 10 లక్షలు.







4 / 6

మహీంద్రా బొలెరో నియో, రూ. 9.97 లక్షలు 12.18 లక్షలు: ఇది బొలెరో కంటే మెరుగ్గా ఉంది. ఇందులో 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్ ఉంది. ఇది 100 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇంటీరియర్ బాగుంది. ముందు సీట్లు కుర్చీలాగా ఉంటాయి. మధ్య సీట్లు ముగ్గురు వ్యక్తులకు వసతి కల్పిస్తాయి. కానీ చివరి సీట్లు చిన్నవిగా ఉంటాయి.

5 / 6

టయోటా రూమియన్, రూ. 10.67 లక్షలు - 13.96 లక్షలు: ఇది మారుతి ఎర్టిగా రెండవ వెర్షన్. ఇది 103 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే 1.5-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. దీని ఇంటీరియర్ ఎర్టిగా మాదిరిగానే ఉంటుంది. అన్ని సీట్లు సౌకర్యవంతంగా ఉంటాయి. లగేజ్ స్థలం కూడా ఉంది. ఇది ఎర్టిగా కంటే ముందుగానే అందుబాటులోకి రావచ్చు.

## రూ. 333ల పొదుపుతో రూ. 17 లక్షల భారీ నిధి..!
# ఈ మైండ్ బ్లోయింగ్ పోస్టాఫీస్ పథకం మీకోసం..

పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకంలో కేవలం రూ. 100తో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. అలాగే, ప్రతిరోజూ రూ. 333 ఆదా చేసి నెలకు రూ. 10,000 పెట్టుబడి పెడితే 10 సంవత్సరాలలో దాదాపు రూ. 17 లక్షల నిధిని సృష్టించవచ్చు. మీ సంపాదనలో కొంత భాగాన్ని పొదుపు చేయాలనుకుంటున్నారా? మీ డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా, మంచి రాబడిని కూడా పొందాలని కోరుకుంటున్నారా? అయితే పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం మీకు ఒక అద్భుతమైన అవకాశం. రోజుకు కేవలం రూ. 333 ఆదా చేయడం ద్వారా 10 సంవత్సరాలలో ఏకంగా రూ. 17 లక్షలకు పైగా సంపాదించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**పథకం అంటే ఏమిటి?**

పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ అనేది చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటి. ఇందులో మీరు ప్రతినెలా ఒక నిర్దిష్ట మొత్తాన్ని జమ చేయవచ్చు. ఇది బ్యాంకుల రికరింగ్ డిపాజిట్ల మాదిరిగానే పనిచేస్తుంది. కానీ, ప్రభుత్వ హామీ ఉంటుంది కాబట్టి మీ డబ్బుకు పూర్తి భద్రత ఉంటుంది. మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా స్థిరమైన, హామీతో కూడిన రాబడిని అందిస్తుంది.

**పథకం వివరాలు, లాభాలు:**

**కనీస పెట్టుబడి:** మీరు నెలకు కేవలం రూ. 100తో ఖాతాను తెరవవచ్చు. గరిష్ట పెట్టుబడికి ఎటువంటి పరిమితి లేదు.

**వడ్డీ రేటు:** ప్రస్తుతం, పోస్ట్ ఆఫీస్ పథకంపై 6.7% వార్షిక కాంపౌండ్ వడ్డీ రేటు లభిస్తుంది. ఈ వడ్డీ రేటు జనవరి 1, 2024 నుంచి వర్తిస్తుంది. వడ్డీ రేట్లను ప్రభుత్వం ప్రతి త్రైమాసికంలో సవరిస్తుంది. మెచ్యూరిటీ కాలం: ఈ పథకం మెచ్యూరిటీ కాలం 5 సంవత్సరాలు. అయితే, మీరు కావాలనుకుంటే మరో 5 సంవత్సరాలు పొడిగించుకోవచ్చు. అంటే, మొత్తం 10 సంవత్సరాల పాటు ఈ పథకం ప్రయోజనాలను పొందవచ్చు.

**రోజుకు రూ. 333 పొదుపుతో రూ. 17 లక్షలు ఎలా?**

మీరు రోజుకు రూ. 333 ఆదా చేస్తే, నెలకు సుమారు రూ. 10,000 జమ చేయవచ్చు. ఈ విధంగా, ఒక సంవత్సరానికి రూ. 1,20,000 ఆదా అవుతుంది. 5 సంవత్సరాల మెచ్యూరిటీ కాలానికి మీరు మొత్తం రూ. 6,00,000 డిపాజిట్ చేస్తారు. 6.7% వడ్డీ రేటుతో,




ఈ 5 సంవత్సరాలకు వడ్డీ సుమారు రూ. 1,13,659 వస్తుంది. అంటే, 5 సంవత్సరాల తర్వాత మీకు మొత్తం రూ. 7,13,659 లభిస్తుంది. ఇదే పథకాన్ని మీరు మరో 5 సంవత్సరాలు (మొత్తం 10 సంవత్సరాలు) పొడిగిస్తే, మీరు మొత్తం రూ. 12,00,000 డిపాజిట్ చేస్తారు. దీనిపై వడ్డీ సుమారు రూ. 5,08,546 అవుతుంది. అంటే, 10 సంవత్సరాల తర్వాత మీకు వడ్డీతో కలిపి మొత్తం రూ. 17,08,546 లభిస్తుంది. మీ పొదుపు తక్కువగా ఉండి, మీరు నెలకు రూ. 5,000 మాత్రమే పెట్టుబడి పెట్టగలిగితే, ఈ మొత్తం 10 సంవత్సరాలలో రూ. 8.54 లక్షలకు చేరుకుంటుంది. ఇందులో వడ్డీగా రూ. 2.54 లక్షలు ఉంటాయి.

**ఇతర ప్రయోజనాలు:**

సురక్షితమైన పెట్టుబడి: పోస్ట్ ఆఫీస్ పథకాల్లో పెట్టుబడిపై ప్రభుత్వ హామీ ఉంటుంది కాబట్టి, మీ డబ్బు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.

**లోన్ సౌకర్యం:** ఖాతా తెరిచిన ఒక సంవత్సరం తర్వాత, మీరు జమ చేసిన మొత్తంలో 50% వరకు లోన్ తీసుకోవచ్చు. ముందస్తు మూసివేత (Pre-mature closure): అవసరమైతే, మెచ్యూరిటీ వ్యవధి ముగిసేలోపు కూడా మీరు ఖాతాను మూసివేయవచ్చు. అయితే, దీనికి కొన్ని నిబంధనలు వర్తిస్తాయి. వడ్డీ రేటులో కోత పడవచ్చు.

**ఎవరు పెట్టుబడి పెట్టవచ్చు?**

ఎవరైనా వ్యక్తిగతంగా లేదా జాయింట్ ఖాతా ద్వారా ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది చిన్న మొత్తాలను క్రమం తప్పకుండా పొదుపు చేయాలనుకునే వారికి, రిస్క్ లేని పెట్టుబడిని కోరుకునే వారికి చాలా అనుకూలమైన పథకం. మీరు కూడా మీ భవిష్యత్తు కోసం పొదుపు చేయాలనుకుంటే, పోస్ట్ ఆఫీస్ పథకం ఒక మంచి ఎంపిక. మరింత సమాచారం కోసం మీ సమీపంలోని పోస్టాఫీసును సందర్శించండి.

# కొల్హాపురి చెప్పులపై వివాదం.. ఇక నుంచి కోడ్.. ఎందుకంత రచ్చ!



ఛత్రపతి షాహూ మహారాజ్ 20వ శతాబ్దం ప్రారంభంలో ఈ చెప్పులను ప్రోత్సహించారు. ఆయన దీనిని స్వావలంబన, స్వదేశీ గర్వానికి చిహ్నంగా పిలిచారు. ఈ చెప్పులను ఉపయోగించమని ఆయన ప్రజలను ప్రోత్సహించారు. ఇది ఈ చెప్పులను గౌరవనీయమైన కుటీర పరిశ్రమగా మార్చింది.. కొల్హాపూర్‌కు చెందిన ప్రసిద్ధ కొల్హాపురి చెప్పులు ఇప్పుడు కొత్త అవతారంలో మార్కెట్లోకి రాబోతున్నాయి. ఈ చెప్పులను భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ఇష్టపడుతున్నారు. ఇటీవల, ఇటాలియన్ బ్రాండ్ ప్రాడా ఈ చెప్పుల డిజైన్‌ను దుర్వినియోగం చేసిందని ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు ఈ చెప్పులను మరింత ప్రత్యేకంగా చేయడానికి, వాటిపై కోడ్‌లను ఉంచుతున్నారు. ఇది చెప్పుల గుర్తింపు, భద్రతను కాపాడుతుంది. అలాగే వాటిని ఎవరు తయారు చేశారో కూడా తెలుస్తుంది. మహారాష్ట్ర లెదర్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ పనిలో సహాయం చేస్తోంది. నకిలీ చెప్పుల అమ్మకాలను ఆపడం, చేతివృత్తులవారికి సరైన గుర్తింపు ఇవ్వడం దీని ఉద్దేశ్యం. కొల్హాపురి చెప్పులు వాటి ప్రత్యేక నైపుణ్యం, సంస్కృతికి ప్రసిద్ధి చెందాయి. వాటికి ట్యాగ్ కూడా ఉంది. ఇది వారి గుర్తింపును కాపాడుతుంది. ఇవి చేతితో తయారు చేసిన తోలు చెప్పులు. ఇప్పుడు వాటిపై కోడ్‌తో వాటి భద్రత మరింత పెరుగుతుంది. ఈ చర్య నకిలీ చెప్పుల అమ్మకాలను ఆపివేస్తుందని లిడ్కామ్ అధికారులు చెబుతున్నారు. ప్రతి చెప్పును తయారు చేసే కళాకారుడి గుర్తింపు వెల్లడి అవుతుంది. దీనివల్ల కస్టమర్ల నమ్మకం పెరుగుతుంది. చేతివృత్తుల వారికి మార్కెట్లో మంచి స్థానం లభిస్తుంది. ఇటీవల, ఇటలీకి చెందిన ప్రసిద్ధ ఫ్యాషన్ బ్రాండ్ ప్రాడా తన కొత్త కలెక్షన్‌లో కొల్హాపురి చెప్పులను పోలి ఉండే చెప్పులను ప్రదర్శించింది. కళాకారులు దీనిపై నిరసన వ్యక్తం చేశారు. అలాగే హక్కులను ఉల్లంఘించారని ఆరోపించారు. వివాదం తర్వాత ప్రాడా తన 2026 ఫ్యాషన్ షోలో ప్రదర్శించిన చెప్పులు భారతీయ హస్తకళల నుండి ప్రేరణ పొందాయని అంగీకరించింది. అయితే ఈ చెప్పులు ఇంకా డిజైన్ ప్రారంభ దశలోనే ఉన్నాయని, వాటి ఉత్పత్తి ఇంకా ప్రారంభం కాలేదని మహారాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్‌కు ప్రాడా తెలిపింది. ప్రాడా నుండి నిపుణుల బృందం కొల్హాపూర్‌ను సందర్శించింది. వారు కళాకారులతో మాట్లాడి చెప్పుల తయారీ ప్రక్రియను పరిశీలించారు.

**12వ శతాబ్దం నుండి కొల్హాపురి చెప్పులు తయారీ:**

కొల్హాపురి చెప్పులు 12వ శతాబ్దం నుండి తయారు అవుతున్నాయి. వీటిని ప్రధానంగా మహారాష్ట్రలోని కొల్హాపూర్, సాంగ్లి, సోలాపూర్ జిల్లాల్లో తయారు చేస్తారు. వీటిని సహజ తోలు, చేతితో నేసిన కుట్లుతో తయారు చేస్తారు. వీటి డిజైన్ చాలా ప్రత్యేకమైనది. తరతరాల నుంచి ఈ చెప్పులు అందుబాటులో ఉంటున్నాయి. ఛత్రపతి షాహూ మహారాజ్ 20వ శతాబ్దం ప్రారంభంలో ఈ చెప్పులను ప్రోత్సహించారు. ఆయన దీనిని స్వావలంబన, స్వదేశీ గర్వానికి చిహ్నంగా పిలిచారు. ఈ చెప్పులను ఉపయోగించమని ఆయన ప్రజలను ప్రోత్సహించారు. ఇది ఈ చెప్పులను గౌరవనీయమైన కుటీర పరిశ్రమగా మార్చింది. ఈ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి, కళాకారులకు సరైన గుర్తింపు ఇవ్వడానికి మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు కలిసి 2019లో దీనికి ట్యాగ్‌ను పొందాయి.

**ప్రతి చెప్పుల జతకు కోడ్:**

ప్రతి చెప్పుల జతకు కోడ్‌తో కూడిన సర్టిఫికెట్ జారీ చేయబడుతుందని లిడ్‌కామ్ తెలిపింది. ఈ డిజిటల్ చొరవ నకిలీ చెప్పుల సమస్యను పరిష్కరిస్తుంది. అలాగే, ప్రతి చెప్పును తయారు చేసే కళాకారుడు లేదా స్వయం సహాయక బృందం గుర్తింపు కూడా వెల్లడి అవుతుంది. కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వినియోగదారులు కళాకారుడు లేదా ఉత్పత్తి యూనిట్ పేరు, చిరునామా, మహారాష్ట్రలోని తయారీ జిల్లా, క్రాఫ్ట్ టెక్నిక్, ఉపయోగించిన ముడి పదార్థాలు, సర్టిఫికెట్ చెల్లుబాటు, స్థితి వంటి సమాచారాన్ని పొందవచ్చు. దీని అర్థం ఇప్పుడు మీరు కొల్హాపురి చెప్పులు కొనుగోలు చేసినప్పుడల్లా దానిని ఎవరు తయారు చేసారో? అది నిజమైనదా కాదా అని మీకు తెలుస్తుంది. ఈ క్యూఆర్ కోడ్ అనేది మంచి నిర్ణయమే. ఇది చేతివృత్తులవారికి సహాయపడుతుంది. కస్టమర్లకు సరైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ కొత్త వ్యవస్థ కొల్హాపురి చెప్పుల పరిశ్రమలో పారదర్శకతను తెస్తుంది.

# సాహితీ ద్వారాలు తెరిస్తే విశ్వ దర్శనమే..



జ్ఞాన్‌పీఠ్ అవార్డు గ్రహీత, తెలంగాణ ముద్దుబిడ్డ డాక్టర్ సి.నారాయణ రెడ్డి స్మృతిలో ఏటా ప్రదానం చేస్తున్న 'విశ్వంభర' జాతీయ సాహిత్య పురస్కారానికి (2025) గాను ప్రముఖ అస్సామీ కవి నీలిం కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 29న హైదరబాద్‌లో జరిగే కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేయనున్నారు. అస్సామీ సాహిత్యంలో ఒక ప్రత్యేక ముద్ర వేసిన కవి నీలిం కుమార్. సాధారణమైన మాటలతో అసాధారణమైన భావాలను అల్లగలిగే సత్తా ఆయనది. అలంకారాలు లేకుండా, లోతైన భావాలను ఆవిష్కరించే ఆయన కవిత్వం ఆసక్తికరమైన ప్రయాణం. విశ్వంభర అవార్డు సందర్భంగా నీలిం కుమార్‌తో వారాల ఆనంద్ ఇంటర్వ్యూ 'నమస్తే తెలంగాణ' పాఠకుల కోసం ప్రత్యేకం అవార్డు అంటే ఏమిటి? అవార్డును ఎట్లా పరిగణిస్తారు? ఇప్పటికే మీరు మీ కవిత్వానికి అనేక అవార్డులు పొందారు కదా. నా దృష్టిలో బహుమతి అంటే నా శ్రమకు గుర్తింపుగా, నా సాహిత్య రచనలకు మద్దతుగా నిలిచే ఒక గుర్తింపు. అయితే బహుమతులు మాత్రమే సాహిత్యకృతులను కొలిచే సాధనాలు కావు, తీర్పు చెప్పే ప్రమాణాలు కాకూడదు. ఒక రచయిత తన కళ పట్ల చూపే నిబద్ధతకు బహుమతులు గుర్తింపుగా నిలుస్తాయని నేను నమ్ముతున్నాను. అంతేకాదు, రచయితలలో ప్రేరణ నింపుతూ, మరింత విశిష్టమైన రచనలు చేయడానికి ఉత్తేజాన్ని కలిగిస్తాయి.

**ఈశాన్య భారత రాష్ట్రాల్లో సాహిత్యం, ముఖ్యంగా కవిత్వ స్థితిగతులు ఎలా ఉన్నాయి?**

ఈశాన్య భారతదేశం వైవిధ్యానికి పెట్టింది పేరు. ఆ ప్రాంతం వైవిధ్యానికి, విభిన్నతకు నిలయంగా ఉంది. అక్కడ ప్రతి రాష్ట్రం తనదైన ప్రత్యేక గుర్తింపును కలిగి ఉండటం ఆ మొత్తం ప్రాంతానికి ప్రత్యేకతను తీసుకువస్తుంది. భిన్నమైన భాషలు, మాండలికాలు, రంగురంగుల దుస్తులు, ఆచారాలు, పండుగల వంటి ప్రతి అంశమూ ఆ ప్రాంతంలో సమృద్ధిగా ఉన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాల నుంచి ఆ ప్రాంతానికి ఉన్న భౌగోళిక దూరం కూడా అక్కడి సాహిత్య స్వరాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దింది. అక్కడి కవిత్వంలోని విషయాలు, వస్తువులు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. ప్రజల పోరాటాలు, విజయాలు, ప్రకృతి సౌందర్యం, ఆచార సంప్రదాయాల సౌరభం ఇవన్నీ అక్కడి కవిత్వానికి ప్రాణం పోస్తాయి. ఈ తరం యువతలో చదువడంపై ఆసక్తి తగ్గిపోతుందన్నది ఇవ్వాల్టి పెద్ద ఫిర్యాదు. వారు ఎక్కువగా దృశ్య మాధ్యమాల వైపు, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వం టివి చూసే దిశగా ఆకర్షితులవుతున్నారని అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?నేటితరం చదువడం తగ్గిందని, వారు తమ దృష్టిని దృశ్య వీధులపై వీడియోలు, ముఖ్యంగా వంటివాటిపై మరల్చుకుంటున్నారని చాలామందిలో ఒక పెద్ద హృదయ వేదన ఉన్నది. ఇది పూర్తిగా నిరాధారమనటానికి లేదు. ఆధునిక సాంకేతికత, సామాజిక మాధ్యమాల విప్లవం మన జీవనశైలిని మారుస్తున్న సంగతిని అంగీకరించక తప్పదు. వీడియోలు వేగంగా వినోదాన్ని అందిస్తాయి. వేగం, సరదా, తక్షణ స్పందనలు ఇవన్నీ కొత్త తరం ఆ ప్రపంచంలో మునిగిపోయేలా చేస్తున్నాయి. కానీ, ఇది మొత్తంగా చదువడం నిలిచిపోయిందనే తుది తీర్పునకు రావడం సరైంది కాదు. పఠనపు అలవాట్లు మారుతున్నాయి, అంతే తప్ప అంతగా నశించిపోవడం లేదు. ఇప్పటి తరం చిన్నగా అయినా, నిశితంగా చదువాలని చూస్తున్నది. వారు పెద్ద నవలలు కాకుండా, కవిత్వం, సూక్తులు, బ్లాగులు, సోషల్ మీడియా ఆధారిత వ్యాసాలు చదువటం ఎక్కువగా చేస్తున్నా రు. డిజిటల్ ఫార్మాట్‌లో కూడా మంచి అంశాలు చదివేవారున్నారు. చదువడం ఒక పనిగా కాకుండా, దాన్నొక అన్వేషణగా పరిచయం చేయడం. పుస్తకం పుటల్లో జీవించే లోకాలను చూపించగలిగితే, కొత్త తరానికి చదువడం ఒక ఆటలాంటిదైపోతుంది. అంతేకాక, పుస్తక పఠనాన్ని తో పోటీ చేయించే ప్రయత్నం చేయకుండా, రెండింటినీ సమతుల్యతతో సమన్వయం చేయడం అవసరం.

**కృత్రిమ మేధస్సు పుంజుకుంటున్న ప్రస్తుత తరుణంలో అనువాదం ప్రాముఖ్యం, భవిష్యత్తు ఏమిటి?**

నిజమైన అనువాదానికి మానవ హృదయమే అవసరం. నేను గట్టిగా నమ్మేది ఏమంటే ఏఐ అనువాదం యాంత్రికమైన ప్రక్రియ మాత్రమే. అది పదాలను మార్చగలదు, గణితంగా సరిపోయే వాక్య నిర్మాణాలు ఇవ్వగలదు. కానీ, అది జీవాన్ని, జీవితాన్నివ్వలేదు. సాహిత్యం అనేది గణిత పద్ధతుల్లో కొలవలేని ఒక సజీవ ప్రక్రియ. దానిలో భావాల ప్రవాహం ఉంటుంది, సంస్కృతుల నిగూఢత ఉంటుంది, హృదయాల స్పందన ఉంటుంది. అవి యంత్రానికి చిక్కవు. ఏఐకి పదాల పరస్పర మార్పు సులభమే కానీ, ప్రజల మనసులు పలికే భాష, వారి వేదనల వెనుకనున్న మౌనం, హాస్యపు అంతర్లీన అన్వయం, కవిత్వపు కలల గుణగణాలు ఇవన్నీ మానవ అనుభూతితోనే పుట్టేవి. ఏఐ ఒక సాధనం మాత్రమే, మార్గం కాదు. సాహిత్యానువాదానికి అసలైన మూలం మనసు. భావానికి అర్థం చూపగలిగే కలాన్ని పట్టుకున్న చేతి చలనం.

**సాహిత్య రంగంలోకి అడుగుపెట్టాలనుకునే యువ ప్రతిభావంతుల కోసం మీ సూచనలు ఏమిటి?**

సాహిత్యాన్ని అభ్యసించాలనుకునే యువతకి కలమూ, రచనే కాదు%ొ% దాని ద్వారా సమాజపు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత కూడా ఉన్నది. రచన అనేది ఒక నిబద్ధత. అది లోతైన అధ్యయనం, సామాజిక సూత్రపాలన, ధైర్యమైన అభిప్రాయాన్ని కోరుతుంది. సాహిత్యంలో ప్రావీణ్యం వహించాలనుకునే వాళ్లు అధ్యయనం, పరిశీలన, అనుభవం ద్వారా పరిణతి పొందాలి. జీవనంలోని అన్ని అంశాల్లోనూ చైతన్యాన్ని కలిగిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే మార్గదర్శకులుగా ఎదగాలి. ఎందుకంటే వారు ఎప్పటికైనా భవిష్యత్తు నిర్ణయాలకు బాధ్యత వహించాల్సిన వారే. దేశ నిర్మాణంలో తమ పాత్రను నిర్వర్తించాల్సిన అవసరం ఉన్నది.

**కొత్త తరం వ్యక్తిత్వ నిర్మాణంలో సాహిత్య పాత్ర ఏమిటి?**

సాహిత్యం మన ముందు విస్తారమైన ప్రపంచానికి తలుపులు తెరుస్తుంది. అది మనలను సంకుచిత ఆలోచనలు, కట్టుబాట్లు కుళ్లిన అననుకూలమైన మనస్తత్వా ల నుంచి విముక్తం చేస్తుంది. సాహిత్యం భిన్నత్వాల నడుమ వంతెనగా నిలుస్తుంది. అది మనలను సంఘటనల మధ్య ఉన్న గోడలను అధిగమించి, ప్రపంచ పౌరులుగా మలచుకొనే శక్తిని కలిగిస్తుంది. ద్వేషం, సామాజిక విభేదాలు, అసమానత, అసహనం వంటి పరిమిత దృక్పథాల నుంచి బయటపడేందుకు సాహిత్యం ఒక శక్తివంతమైన సాధనం. ఇది మనలో అవగాహన పెంపొందించి, భిన్నత్వాన్ని అర్థం చేసుకునే దిశగా నడిపిస్తుంది. మతం, భాష, ప్రాంతం అనే అడ్డంకులను చెరిపేసి మానవత్వాన్ని, విశాలదృష్టిని ఆవిష్కరించే మార్గం సాహిత్యం. సాహిత్యానికి అడ్డుకట్టలుండవు. దాని పయనం విస్తృతమైనది, లోతైనది.

**కళలను, సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వ పాత్రను మీరెట్లా విశ్లేషిస్తారు?**

కళ, సాహిత్యం, సంస్కృతిని అభివృద్ధి పరచడానికి, పరిరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తుంది. ఈ ఆర్థిక మద్దతు సమాజంలో వాటి ప్రాధాన్యాన్ని నిలుపుకొంటూ, వాటి విలువను పెంచే పనిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సహాయంతో కళాకారులు, రచయితలు, సాంస్కృతిక సంస్థలు తమ ప్రతిభను వికసించుకునే అవకాశాన్ని పొందుతారు. కళలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వం సృజనాత్మకత, కొత్త ఆవిష్కరణలు, వైవిధ్యం వంటి మౌలిక విలువలను ప్రోత్సహిస్తుంది. దీని ఫలితంగా మన దేశపు సాంస్కృతిక దృశ్యాన్ని విశ్వవ్యాప్తంగా ప్రతిష్ఠించగలుగుతాం.

**దేశంలోని ఇతర భాషల కవిత్వంతో పోల్చితే అస్సాం కవిత్వం ఎలా ఉంటుంది?**

అస్సామీయ కవిత్వం అక్కడి సాంస్కృతిక ఛాయల ప్రతిఫలనం. వారసత్వం, సంప్రదాయాలు, జీవనశైలిలో ప్రతి పదంలోనూ ప్రతిధ్వనిస్తుంది. అయితే, నా నమ్మకం ఏమంటే మన దేశంలోని ప్రతి భాష, ప్రతి ప్రాంతానికి ఒక్కొక్క ప్రత్యేకమైన ప్రాంతీయత ఉంది. అదే వారి కవిత్వంలో ప్రత్యేకంగా మెరుస్తూ, స్థానికతను ప్రపంచానికి పరిచయం చేస్తుంది. నదులు, ప్రకృతి అందాలు, ధైర్యంగా పోరాడే ప్రజల జీవనగాథలు ఈ కవిత్వాన్ని జీవిత వాస్తవాలకు దగ్గరగా తీసుకువెళ్తాయి. మీ అద్భుతమైన కవితలకు ప్రేరణ ఏమిటి? వాటిలో కొన్ని నేను చదివాను, తెలుగులోకి అనువదించి సాహిత్య పేజీల్లో ప్రచురించాను కూడా జీవితానుభవాలే నా కవిత్వానికి మెరుపు, మూలం. జీవితంలోని విభిన్న అనుభవాలు, విభిన్న మనుషులను కలవడం, అనేక చోట్లను అన్వేషించడం, ప్రేమ, ఒంటరితనం లాంటి భావోద్వేగాల మధ్య ప్రయాణించడం ఇవన్నీ నాకు కవిత్వం పట్ల లోతైన ఆసక్తిని కలిగించాయి. ప్రత్యేకంగా నాకు అస్సామీ భాష అంటే ఎంతో మక్కువ. దానిలోని ప్రత్యేకమైన లయ, ఛందస్సు, సౌందర్యపూరితమైన స్వరాల రూపకల్పన ఇవన్నీ నాకు ప్రేరణనిస్తూ, నా భావాలను కవిత్వంగా మలచుకోవడానికి తోడ్పడుతాయి.

# జీరో గ్రావిటీ..!



నా ఆలోచనలన్నీ
ఆమె ఆకర్షణపు రేడియస్ పరిధిలో
కక్ష్యా వేగంతో ఆమె చుట్టూనే
పరిభ్రమిస్తున్నాయి..!
ఎడతెరిపి లేకుండా కురిసిన
ఆమె తొలిచూపుల తారల వర్షం
నన్ను జీరో గ్రావిటీలో ముంచేసింది..!
నా హృదయ పుస్తకంపై
ఆమె ముఖచిత్రపు ఉషోదయం
నాకు కొత్త ఫిజిక్స్‌ను పరిచయం చేసింది..!
నా గుండె దిక్సూచి ఇష్టం వచ్చినట్టు
తన దిశను మారుస్తూనే ఉంటుంది
ఆమె నడకల అలికిడి నాకు
తూర్పు దిక్కు అయింది..!
ఆమె మువ్వల అడుగుల అలజడి
నా తలపుల అక్షర కూర్పు అయ్యింది..!
ఆమె కురుల మేఘాల మధ్య మెరుపు
నా జీవితానికి ప్రేమనే మలుపు అయ్యింది..!
మూడుముళ్ల అయానిక బంధం సాక్షిగా
నా జీవన నదిలో ఆమె కలిసిపోయింది
మా ఇద్దరి ఫ్రీక్వెన్సీ ఒకేలా మారి
ఓ కొత్త అనునాదపు సంగీతాన్ని సృష్టిస్తుంది..!
ప్రతిరోజూ ఓ కొత్త సినిమా
హిట్ పాటలా మారి
న్యూటన్ గమన నియమాల తోడుగా
నవ కవిత్వమై విశ్వ వనంలో వికసిస్తుంది
ఇప్పుడు నా జీవితం
ఏక ధృవ అయస్కాంతం
ఏడు వర్ణాల సమ్మేళనం
రెండు హరివిల్లుల సంగమం

# మీ పిల్లలు మట్టి తింటున్నారా.? శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా.?





పిల్లలు బయట ఆడుకోవడానికి ఇష్టపడతారు. వారి మనస్సులు ఎల్లప్పుడూ రంగులు, అల్లికలతో కూడిన ప్రకృతి ప్రసాదాల పట్ల ఆకర్షితం అవుతున్న. అందుకని, వారి నోటిలో గుప్పెడు మట్టి వేసుకొని తినడం మీరు వినడం, చూడటం సర్వసాధారం. కానీ పిల్లలు అనుకోకుండా బురద తిన్నప్పుడు సరిగ్గా వారి శరీరంలో ఏమి జరుగుతుంది? ఈరోజు మనం ఈ స్టోరీలో పూర్తి వివరంగా తెలుసుకుందామా మరి..

పిల్లలు అనుకోకుండా మట్టిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలు నేల రకం, దాని కాలుష్య స్థాయిని బట్టి మారుతూ ఉంటాయి. మట్టి తినడం పిల్లల జీర్ణవ్యవస్థ నాశనం అవుతుంది. పిల్లలు ప్రమాదవశాత్తు మట్టిని తిన్నప్పుడు, మొదటగా వారి శరీరం ఆ పదార్థాన్ని నిర్వహించడానికి ప్రయత్నించవచ్చు. ఫలితంగా, అది కడుపులో స్వల్ప వాంతులు లేదా వికారం వంటి స్వల్ప అవాంతరాలను కలిగిస్తుంది. శరీరంలోకి తీసుకున్న మట్టిని శు భ్రపరిచే ప్రయత్నంలో శరీర రోగనిరోధక వ్యవస్థ వాంతులు లేదా విరేచనాలను రేకెత్తిస్తుంది.

చాలా మంది పిల్లలకు, మట్టిని తిన్న వెంటనే ఎటువంటి తీవ్రమైన సమస్యలు ఉండవు. కానీ బ్యాక్టీరియా, పరాన్నజీవులు లేదా విష పదార్థాలను కూడా జీర్ణం చేసుకునే ప్రమాదం ఉంటుంది. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. తల్లిదండ్రులు పరిష్కరించని ఏవైనా లక్షణాలను గమనిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. పిల్లల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కొంత ధూళి లేదా బురదను తీసుకోవడం ఒక పాత్ర పోషించే అవకాశం ఉంది.

మీ పిల్లవాడు బురద తినకుండా చూసుకోండి. ఈ విదేశీ ఏజెంట్లకు పిల్లవాడు సహజంగా గురికావడం వల్ల, అతని రోగనిరోధక శక్తి మంచి ఏజెంట్ల నుండి చెడు ఏజెంట్లను వేరు చేయడం నేర్చుకుంటుంది. ఇది పిల్లల జీవితంలోని తరువాతి దశలో ఏవైనా అలెర్జీ ప్రతిచర్యలు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

పిల్లలు మట్టి తినడం వల్ల తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించే ప్రమాదాలలో ఒకటి. జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే కోలి లేదా సాల్మొనెల్లా వంటి వ్యాధికారక సూక్ష్మజీవులను తీసుకోవడం.

వివిధ బ్యాక్టీరియాలతో పాటు, బురదలో ఉండే గియార్డియా అనే పరాన్నజీవి కొన్ని జీర్ణ సమస్యలు, శరీరం నుండి నీటిని కోల్పోవడానికి దారితీస్తుంది. నేలలో పురుగుమందులు, భారీ లోహాలు వంటి రసాయనాలు అలాగే కర్మాగారాల నుండి వచ్చే హానికరమైన పదార్థాలు కూడా ఉండవచ్చు. ఇది దీర్ఘకాలిక ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుంది.

నిజానికి, సహజంగా నేలపై పడటం వల్ల పిల్లల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. అయితే,

తల్లిదండ్రులు తమ పిల్లలు తీసుకునే నీటిని పరిమితం చేయడంలో అప్రమత్తంగా ఉండాలి. వారు చాలా కలుషితమైన ప్రదేశాలకు వెళ్లకుండా చూసుకోవాలి. ఎందుకంటే అలాంటి పదార్థాలను ఎక్కువగా లేదా తరచుగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హానికరమైన ప్రభావాలు ఉండవచ్చు. మట్టి లేదా ధూళిని ఎక్కువగా తీసుకోవడం ప్రమాదకరం కాబట్టి, మితంగా తినడం మంచిది.

## డ్రై ఫ్రూట్స్‌లో ఇది కలిపి తింటే..
# పోషకాల పవర్ హైస్ మీ ఒంట్లో ఉన్నట్లే..



సాధారణంగా ప్రజలు డ్రై ఫ్రూట్స్‌ను రాత్రంతా నీటిలో నానబెట్టి తినడానికి ఇష్టపడతారు లేదా కొంతమంది అలానే తింటారు. కానీ తేనెతో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయని మీకు తెలుసా? అవును, తేనె మరియు డ్రై ఫ్రూట్స్ రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. అందువల్ల, మనం రెండింటినీ కలిపి తిన్నప్పుడు, దాని ప్రయోజనాలు చాలా రెట్లు పెరుగుతాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి డ్రై ఫ్రూట్స్, తేనె ఎల్లప్పుడూ మంచి ఎంపికలు. ఈ రెండూ తమకంటూ ప్రత్యేకమైన పోషక విలువలను కలిగి ఉంటాయి. అయితే, ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల లభించే ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని మీకు తెలుసా..? పోషకాలు సమృద్ధిగా ఉండే డ్రై ఫ్రూట్స్, వాటికి తేనెలోని ఔషధ గుణాలు తోడై, అద్భుతమైన ఆరోగ్య లాభాలను చేకూరుస్తాయి.

**డ్రై ఫ్రూట్స్, తేనె పోషకాల గని:**

**డ్రై ఫ్రూట్స్ (ఎండు పండ్లు):** బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, అంజీర్, ఖర్జూరం, కిస్మిస్ వంటివి విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులకు గొప్ప వనరులు. ఇవి గుండె ఆరోగ్యానికి, జీర్ణక్రియకు, మెదడు పనితీరుకు, ఎముకల బలానికి తోడ్పడతాయి.

**తేనె:** సహజసిద్ధమైన చక్కెర, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, గొంతు నొప్పిని తగ్గించడానికి, గాయాలను నయం చేయడానికి సహాయపడుతుంది.

**తేనెతో డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

**శక్తిని తక్షణమే అందిస్తుంది:** డ్రై ఫ్రూట్స్, తేనె కార్బోహైడ్రేట్లకు మంచి వనరులు. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. వ్యాయామం చేయడానికి ముందు లేదా శక్తి తగ్గినట్లు అనిపించినప్పుడు వీటిని తీసుకోవడం చాలా ప్రయోజనకరం. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: డ్రై ఫ్రూట్స్‌లోని విటమిన్లు, మినరల్స్, తేనెలోని యాంటీఆక్సిడెంట్లు కలిసి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. జలుబు, దగ్గు వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకాన్ని నివారిస్తుంది. తేనె జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచడం ద్వారా జీర్ణక్రియను మరింత సులభతరం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది: బాదం, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, తేనెలోని యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది: వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్, తేనె మెదడు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను పెంచడానికి సహాయపడతాయి. విద్యార్థులు, వృద్ధులకు ఇది చాలా ప్రయోజనకరం. ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది: ఖర్జూరం, అంజీర్ వంటి డ్రై ఫ్రూట్స్‌లో కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడానికి సహాయపడతాయి.

**అలసటను తగ్గిస్తుంది:** శారీరక లేదా మానసిక అలసటతో ఉన్నప్పుడు, తేనెతో కలిపిన డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది.

సహజసిద్ధమైన స్వీటెనర్: చక్కెర బదులుగా తేనెతో డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల అనవసరమైన క్యాలరీలను తగ్గించుకోవచ్చు. అదే సమయంలో సహజసిద్ధమైన తీపిని ఆస్వాదించవచ్చు.

ఎలా తీసుకోవాలి?


ఒక గిన్నెలో మీకు నచ్చిన డ్రై ఫ్రూట్స్ (బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, కిస్మిస్, అంజీర్, ఖర్జూరం మొదలైనవి) తీసుకుని, వాటిపై ఒకటి లేదా రెండు చెంచాల స్వచ్ఛమైన తేనెను వేసి బాగా కలపండి. ఉదయం అల్పాహారంతో పాటు లేదా సాయంత్రం చిరుతిండిగా వీటిని తీసుకోవచ్చు. పాలు, పెరుగు, ఓట్స్ లేదా సలాడ్‌లలో కూడా వీటిని కలిపి తీసుకోవచ్చు.

**ముఖ్య సూచన:**

అతిగా తినకుండా చూసుకోవాలి. ఎందుకంటే డ్రై ఫ్రూట్స్, తేనె రెండూ క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారాలు. మధుమేహం ఉన్నవారు లేదా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. తేనెతో కూడిన డ్రై ఫ్రూట్స్ మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.ఈ వార్త మీకు అవగాహన కల్పించడానికి మాత్రమే అందించాం. దీన్ని ఇంటి నివారణలు, సాధారణ సమాచారం కొరకు అందించాం. టీవీ9 దీనిని నిర్ధారించలేదు. మీ ఆరోగ్యం లేదా చర్మానికి సంబంధించి ఏదైనా టిప్స్ పాటించే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.

# శివయ్య దర్శనానికి కాశీ వెళ్తున్నారా.? ఇవి చూడాల్సిందే..





వారణాసి.. ఇది భారతదేశ ఆధ్యాత్మిక కేంద్రం. ఏటా చాలామంది మంది భక్తులు ముక్కంటి దర్శనానికి వెళ్తుంటారు. అయితే ఇక్కడ కొన్ని ప్రదేశాలు మాత్రమే సందర్శిస్తారు. కాశీలో అనేక రహస్య దేవాలయాలు ఉన్నాయి. ఇవి చాలామందికి తేలింది. మరి వారణాసిలో ఉన్న రహస్య ఆలయాలు ఏంటి.? ఈరోజు తెలుసుకుందాం..

పిత మహేశ్వర శివలింగం: ఈ ప్రత్యేకమైన ఆలయం షీట్ల వీధిలో 40 అడుగుల భూగర్భంలో ఉంది. ఒక చిన్న ద్వారం ద్వారా మాత్రమే చేరుకోవచ్చు. ఇది శక్తివంతమైన శివలింగం అని నమ్ముతారు. భక్తులు ఈ ద్వారం ద్వారా మాత్రమే దీనిని వీక్షించగలరు.

కాశీరాజ్ కాళీ ఆలయం: గొడోలియా చౌక్ సమీపంలో ఉన్న ఈ కాశీరాజ్ కాళీ ఆలయానికి సులభంగా చేరుకోవచ్చు. కానీ పర్యాటకులు ఇది ఎక్కడ ఉందో తెలియక తరచుగా తప్పిపోతారు. గైడ్ ఎవరైన ఉంటె తీసుకొని వెళ్లడం మంచిది.

**బాబా కీనారామ్ మందిర్:** ప్రశాంతమైన, తక్కువ రద్దీ ఉన్న ఆధ్యాత్మిక అనుభవాన్ని కోరుకునే వారు ఈ ఆలయాన్ని తప్పక సందర్శించాలి. శైవ మతంలోని అఘోరి తీర్థయాత్ర స్థలం. ఇది రవీంద్రపురిలో ఉంది.

చింతామణి మహాదేవ్ మందిర్: కాశీ విశ్వనాథ్ కారిడార్ నిర్మాణ సమయంలో పాత భవనాల శిథిలాల మధ్య కనుగొనబడిన ఆలయం ఇది. ఈ ఆలయానికి శివుని పెద్ద కుమారుడు గణేశుడు పేరు పెట్టారు. అతన్ని చింతామణి అని కూడా పిలుస్తారు.

**కుంభ మహాదేవ్ మందిర్ (సముద్ర మంథన్):** కారిడార్ ప్రాజెక్ట్ సమయంలో వెలికితీసిన మరొక ఆలయం కుంభ మహాదేవ్ మందిర్ ఈ ఆలయం మణికర్ణికా ఘాట్ సమీపంలో ఉంది. ఈ భవనం మొత్తం శిల్పకళాతో ఆకట్టుకుంటుంది. అలంకరణలో కుంభ (కుండ) ఆభరణాలను విపరీతంగా ఉపయోగించినందున దీనికి కుంభ మహాదేవ్ అని పేరు పెట్టారు.

**భారత్ మాతా మందిర్:** ఇది భారతమాతకు అంకితం చేయబడిన అంతగా తెలియని ఆలయం. దేశ చరిత్రపై ఒక ప్రత్యేకమైన దృక్పథాన్ని అందిస్తుంది. వారణాసిలోని మహాత్మా గాంధీ కాశీ విద్యాపీఠం క్యాంపస్‌లో ఉంది. ఈ ఆలయంలో సాంప్రదాయ దేవతల విగ్రహాలకు బదులుగా, పాలరాయితో చెక్కబడిన అఖండ భారత్ భారీ పటం ఉంది. ఈ ఆలయం భారత మాతకు అంకితం చేయబడింది.



## ఇప్పుడు అంతా నవ్వుతున్నారు.. కాని రాబోయేది మాత్రం వణుకు పుట్టిస్తుంది..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ , దర్శకుడు మారుతీ కలయికలో రూపొందుతున్న చిత్రం 'రాజా సాబ్'. భారీ అంచనాల నడుమ రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మూవీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించగా, రాజా సాబ్ టీజర్ ను జూన్ 16న ఉదయం 10:52 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక తాజాగా ప్రభాస్, మారుతీ, థమన్, రామజోగయ్య శాస్త్రి కలిసి మ్యూజిక్ రూమ్ లో కూర్చొని నవ్వుతున్న పిక్ షేర్ చేసిన చిత్ర బృందం ఇప్పుడు అందరూ నవ్వుతున్నారు. కానీ రాబోయేది మీ వెన్నులో వణుకు పుట్టిస్తుంది అనే క్యాప్షన్ యాడ్ చేసింది. ఈ పిక్ అభిమానులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. డిసెంబరు 5న రాజా సాబ్ సినిమాని థియేటర్ లో తీసుకువచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలను హైదరాబాద్ శివార్లో చిత్రీకరించారు. ప్రభాస్ తొలిసారిగా థ్రిల్లర్ సినిమాలో నటిస్తుండడంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. మారుతి తన మార్క్ తో ఒకవైపు నవ్విస్తూనే, మరోవైపు భయపెట్టేవిధంగా కథను రాసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతుండగా, రీసెంట్‌గా చిత్ర టీజర్ లీక్ అయింది. లీక్ అయిన టీజర్ వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. వెంటనే 'రాజా సాబ్' టీమ్ అప్రమత్తమైంది. టీజర్ ఎలా లీక్ అయ్యిందనే దానిపై మేకర్స్ లోతుగా ఆరా తీస్తున్నారు. వీడియోను మరింత విస్తృతంగా వ్యాప్తి చెందకుండా తక్షణమే జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఘటనపై మేకర్స్ అధికారికంగా స్పందించారు. 'రాజా సాబ్' మూవీ టీం ఎక్స్ అకౌంట్ ద్వారా ఓ హెచ్చరిక విడుదల చేస్తూ, ఈ చిత్రానికి సంబంధించిన ఏదైనా లీక్ వీడియోలు లేదా కంటెంట్‌ను పంచుకుంటే సంబంధిత సోషల్ మీడియా అకౌంట్లు సస్పెండ్ చేయబడతాయి. అలాగే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. అభిమానులు, ప్రేక్షకులు ఈ విషయంలో సహకరించాలని, తర్వలోనే బాధ్యతాయూతంగా సెలబ్రేట్ చేసుకొందాం అని పేర్కొన్నారు.

## సినిమాను నిజజీవితంతో ఎందుకు పోలుస్తారు





అగ్ర నటుడు

కమల్ హాసన్ దిగ్గజ దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' మూవీ ఈ నెల 5వ తేదీన విడుదల కాగా ఈ సినిమాలోని తన పాత్రకు నెగెటివ్ కామెంట్స్ రావడంతో హీరోయిన్ త్రిష తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. ఇందులో ఇంద్రాణి పాత్రలో త్రిష నటించగా, ఈ పాత్రపై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్నాయి. దీనిపై త్రిష స్పందిస్తూ, 'మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'పొన్నియిన్ సెల్వన్' మూవీలోని 'కుందవై' పాత్రను అమితంగా ఇష్టపడ్డారు. ఈ పాత్ర నాకు ఎంతో పేరు తెచ్చిపెట్టింది. నా కెరీర్‌లో ఒక ముఖ్యపాత్రగా మారింది. కానీ, 'థగ్ లైఫ్' మూవీలో ఇంద్రాణి పాత్రపై విమర్శలు గుప్పిస్తున్నారు. కమల్, శింబుల పాత్రలతో సాగే నా క్యారెక్టర్‌ను కొందరు అసభ్య పదజాలంతో ట్రోల్స్ చేస్తున్నారు. మరికొందరు మలయాళ బిట్ సినిమాలతో పోల్చుతున్నారు. ఇది ఒక సినిమా.. ఒక పాత్ర. దర్శకుడు చెప్పినట్టుగా నటించాను. మణిరత్నం - కమల్ కాంబోపై ఘాటైన విమర్శలు మంచిదా? నేను ఏం చేశాను? సోషల్ మీడియా వైపు చూడాలంటేనే భయం వేస్తోంది. సినిమాను నిజ జీవితంతో ఎందుకు పోలుస్తారు?' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, 'థగ్ లైఫ్'కు నెగెటివ్ కామెంట్స్ రావడానికి కథ, స్క్రీన్ ప్లే సరిగా లేకపోవడంతో ప్రేక్షకులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందన్న చర్చ సాగుతోంది.

## బాలయ్య కాళ్లు మొక్కిన స్టార్ హీరోయిన్..

# ఉలిక్కిపడ్డ నందమూరి నటసింహం



ప్రముఖ సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ..నటి సంయుక్తతో కలిసి ఏలూరు నగరంలో సందడి చేశారు. ఏలూరు నగరంలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ నగల దుకాణాన్ని ప్రారంభించిన బాలయ్య తన తాజా చిత్రం అఖండ 2 గురించి కూడా మాట్లాడారు. మూవీ నిర్మాణం పూర్తి అయిందని, చిత్రం చాలా బాగా వచ్చిందని తెలియజేశారు. ఇటీవలే విడుదలైన టీజర్ కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఈ మూవీ సెప్టెంబర్ 25న విడుదల అవుతుందని ఆయన వెల్లడించారు. అయితే బాలయ్యని చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు అక్కడికి తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. కాగా ఈ సందర్భంగా బాలకృష్ణ కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకుంది సంయుక్తమీనన్. బాలయ్య ఆమెను దీర్ఘాయుష్మాన్ భవ అని దీవించారు. వేరే వారితో బాలయ్య మాట్లాడుతుండగా, వెనక నుండి బాలయ్య కాళ్లు మొక్కింది సంయుక్త.. ఆ సమయంలో బాలయ్య ఒక్కసారి ఉలిక్కిపడ్డట్టు కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ మధ్య బాలయ్య హవా ఏ రేంజ్‌లో ఉందో మనం చూస్తూనే ఉన్నాం. నటుడిగా, రాజకీయ నాయకుడిగా, హోస్ట్ గా అదరగొడుతున్నారు. కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గకుండా సినిమాలు చేస్తున్న బాలయ్య వరుస విజయాలు అందుకుంటున్నారు. మాస్ యాక్షన్ చిత్రాలతో బాక్సాఫీస్ షేక్ చేస్తున్నారు. ఒక్కో సినిమాకు రూ.50 కోట్లకు పైగా వసూళ్లు రాబడుతూ.. నందమూరి లెగసీని చెక్కు చెదరకుండా కాపాడుతున్నారు నందమూరి నటసింహం. ఇటీవల వరుసగా 4 సినిమాలతో రూ.100 కోట్లపైగా కలెక్షన్స్ రాబట్టిన బాలయ్య ఇప్పుడు అఖండ 2 చిత్రంతో సరికొత్త రికార్డులు నెలకొల్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇక ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ భూషణ్ అవార్డ్ సైతం స్వీకరించారు నందమూరి బాలయ్య.

## ఆ డైరెక్టర్ నన్ను ముంబైకి రమ్మన్నాడు..

## నాకు భయమేసింది: కోర్ట్ మూవీ జాబిల్లి



మొదటి సినిమాతోనే హిట్ అందుకోవాలంటే ఎంతో అదృష్టముండాలి. అందరికీ ఇది సాధ్యం కాదు. అయితే ఎంట్రీ సినిమాతోనే అదరగొట్టేసింది శ్రీదేవి అప్పాల. కాకినాడకు చెందిన ఈ అమ్మాయి సోషల్ మీడియా రీల్స్ తో బాగా ఫేమస్ అయ్యింది. ఆమె ట్యాలెంట్ ను గమనించిన కోర్టు సినిమా డైరెక్టర్ రామ్ జగదీష్ కోర్టు సినిమా ఆడిషన్స్ కు పిలిచాడు. అక్కడ కూడా శ్రీదేవి తన ట్యాలెంట్ తో డైరెక్టర్ ను మెప్పించి కోర్టు సినిమా సెట్ లోకి అడుగు పెట్టింది నేచురల్ స్టార్ నాని నిర్మాతగా మారి తెరకెక్కించిన సినిమా కోర్ట్.. ఫోక్సో చట్టం నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు రామ్ జగదీష్ తొలిసారి దర్శకత్వం వహించారు. నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌లో ప్రశాంతి తిపిర్నేనితో కలిసి నిర్మించారు. ప్రియదర్శి పులికొండ, హర్ష్ రోషన్, శ్రీదేవి ప్రధాన పాత్రల్లో నటించారు. నాని బ్యానర్‌లో వచ్చిన “అ!”, “హిట్ 1”, “హిట్ 2” వంటి సినిమాల మాదిరిగానే, “కోర్ట్” కూడా కంటెంట్ బేస్డ్ మూవీగా పేరు తెచ్చుకుంది. కాగా ఈ సినిమాలో ప్రధాన పాత్రలో నటించిన హర్ష్ రోషన్ చాలా సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేశాడు. ఇక కోర్ట్ సినిమాలోనూ తన నటనతో ఆకట్టుకున్నాడు రోషన్ . అలాగే ఈ సినిమాలో మరో ప్రధాన పాత్రలో నటించిన శ్రీదేవి కూడా తన నటనతో పేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమా అయినా ఈ చిన్నది.. చక్కటి అభినయాన్ని కనబరిచింది. శ్రీదేవి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతూ ఈ సినిమాలో నటించడం విశేషం. కోర్ట్ సినిమా తర్వాత ఈ చిన్నది పలు టీవీ షోల్లో, గేమ్ షోల్లో పాల్గొంటూ సందడి చేస్తుంది. ఇన్ స్టా గ్రామ్ లో రీల్స్ చేస్తూ శ్రీదేవి హీరోయిన్ గా ఛాన్స్ అందుకుంది. కాగా శ్రీదేవి తనకు బాలీవుడ్ నుంచి ఆఫర్ వచ్చిందని తెలిపింది. శ్రీదేవి మాట్లాడుతూ.. ఓ బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తనకు ఆఫర్ ఇచ్చాడని తెలిపింది. ఒక బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ తనకు ఓ పాట పడాలని చెప్పాడట.. ఒక కవర్ సాంగ్ తనతో కలిసి పడాలని చెప్పాడట. అందుకోసం ముంబై రావాలి అని చెప్పడంతో తాను భయపడ్డాను అని తెలిపింది. షూట్ కోసం ముంబై రావాలి అని చెప్పడంతో తాను భయపడిపోయానని.. తాను వెళ్ళలేదు అని చెప్పుకొచ్చింది శ్రీదేవి. ఇక కోర్ట్ సినిమా మంచి విజయం సాధించడంతో ఈ చిన్నదానికి టాలీవుడ్ లో మంచి ఆఫర్ వస్తున్నాయని తెలుస్తుంది.

## ఈ నటుడి భార్య ఇండస్ట్రీలో తోపు నటి.. విలన్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్.. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?





టాలీవుడ్ ఇండస్ట్రీలో సీనియర్ నటుడిగా వరుస సినిమాలతో అలరిస్తున్నారు మురళిశర్మ. యంగ్ హీరోహీరోయిన్లుగా తండ్రిగా, సహాయ నటుడిగా కనిపిస్తూనే అటు విలన్ పాత్రలతోనూ అదరగొట్టేస్తున్నారు. కానీ మీకు తెలుసా.. ? ఈ నటుడి భార్య సైతం ఇండస్ట్రీలో తోపు నటి. ముఖ్యంగా విలన్ పాత్రలతో అదరగొట్టేస్తుంది. తెలుగు సినిమాల్లో చాలా మంది క్యారెక్టర్ ఆర్టిస్టులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. తక్కువ సమయంలోనే నటీనటులుగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వైవిధ్యమైన పాత్రలలో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఎలాంటి పాత్రలలోనైనా ఒదిగిపోయే నటుడు మురళిశర్మ. ఎన్నో అద్భుతమైన పాత్రలలో నటించి సహజ నటనతో ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. నటుడిగా, విలన్ పాత్రలతో మెప్పించిన మురళి శర్మ.. తండ్రి పాత్రలలో తన నటనతో అడియన్స్ హృదయాలను గెలుచుకున్నారు. తెలుగులో అల్లు అర్జున్ నటించిన అల వైకుంఠపురంలో సినిమాలో ఆయన నటన సినిమాకే హైలెట్. ఆ తర్వాత ఎన్నో చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి తెలుగువారికి దగ్గరయ్యారు. తెలుగులో ఇప్పుడు టాప్ యాక్టర్స్ లో ఆయన ఒకరు. అయితే ముందుగా టీవీ సీరియల్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన మురళి శర్మ.. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. తెలుగులో సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన అతిథి సినిమాలో విలన్ పాత్రతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. ఈ మూవీతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు. కానీ మీకు తెలుసా.. ? మురళీ శర్మ సతీమణి సైతం తోపు నటి. అవును.. హిందీలో ఇప్పుడు అనేక సీరియల్స్ చేస్తుంది. మురళీ శర్మ భార్య పేరు అశ్విని కల్ శేఖర్. అల్లు అర్జున్, తమన్నా కాంబోలో వచ్చిన బద్రినాథ్ సినిమాలో విలన్ సర్కార్ భార్యగా కనిపించింది. ఈ సినిమాతో ఆమెకు తెలుగులో మంచి క్రేజ్ వచ్చింది. ఇప్పుడు మరాఠీ, హిందీ సినిమాలు, సీరియల్స్ చేస్తున్నారు. తెలుగులో బద్రినాథ్, నిప్పు సినిమాలతోపాటు మోహబూబా చిత్రంలోనూ కనిపించారు. ప్రస్తుతం హిందీ బుల్లితెరపై బిజీగా ఉన్నారు.





## కలర్ ఫోటో సినిమాను మిస్ చేసుకున్న హీరోయిన్.. ఇప్పటికీ బాధపడుతుందట..



ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని సాధించిన సినిమా కలర్ ఫోటో. డైరెక్టర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. బలమైన కంటెంట్, సహజమైన నటనతో అడియన్స్ హృదయాలను గెలుచుకుంది. అంతేకాకుండా ఉత్తమ సినిమాగా జాతీయ అవార్డ్ అందుకుంది. కలర్ ఫోటో.. టాలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిన్న సినిమాల్లో ఇది ఒకటి. యంగ్ హీరో సుహాస్ నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. 2020లో నేరుగా ఓటీటీలో విడుదలై విపరీతమైన వ్యూస్ సంపాదించుకుంది. అమృతా ప్రొడక్షన్స్, లౌక్యా ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, బెన్ని ముప్పానేని సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకు సందీప్ రాజ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాతో సుహాస్ హీరోగా తెలుగు తెరకు పరిచయం కాగా.. యంగ్ హీరోయిన్ చాందినీ చౌదరీ కథానాయికగా కనిపించింది. ఇందులో వీరిద్దరి నటన ప్రేక్షకులను కట్టిపడేసింది. అలాగే సునీల్, వైవా హర్ష యాక్టింగ్ గురించి చెప్పక్కర్లేదు. 1990లలో మచిలిపట్నం నేపథ్యంలో ఓ సాధారణ యువకుడి జీవిత కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు ఇప్పటికీ ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే ఈసినిమాను ఓ హీరోయిన్ చేతులారా మిస్ చేసుకుందట.. ఈ హిట్ మూవీని మిస్ అయినందుకు ఆ హీరోయిన్ ఇప్పటికీ బాధపడుతున్నానని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా ? తనే అచ్చ తెలుగమ్మాయి ప్రియా వడ్లమాని. ఈ పేరు చెబితే గుర్తుపట్టడం కష్టమే. కానీ హుషారు మూవీ హీరోయిన్ అంటే ఠక్కున గుర్తుపట్టేస్తారు. 2018లో వచ్చిన ప్రేమకు రెయిన్ చెక్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత శుభలేఖలు, హుషారు సినిమాల్లో నటించింది. అయితే హుషారు సినిమాతో ఈ బ్యూటీకి గుర్తింపు వచ్చింది. ఈ మూవీతోనే ఈ అమ్మడి క్రేజ్ మారింది. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే తనకు కెరీర్ తొలినాళ్లల్లోనే కలర్ ఫోటో సినిమా ఛాన్స్ వచ్చిందని.. కానీ అప్పట్లో సరిగ్గా గైడ్ చేసేవారు లేకపోవడంతో ఆ సినిమా చేయాలేకపోయినట్లు తెలిపింది. పల్లెటూరి అమ్మాయి పాత్రకు నేను సెట్ కాను అని తన ఫ్యామిలీ భావించిందని అందుకే ఆ మూవీని మిస్ అయినట్లు తెలిపింది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com